

జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానం

రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న చిత్ర ప్రముఖులు 8


# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి
మంగళవారం
08-10-2024
వెల. రూ.5
• సంపుటి : 8 • సంచిక: 287
పేజీలు : 8

Amaravathi | Tirupathi | Kurnool | Eluru | Visakhapatnam | Ananthapuramu | Kadapa | Hyderabad | Karimnagar | Nizamabad | Nallagonda | Mahaboobnagar | Warangal | Khammam






## హర్యానాలో బీజేపీ

హ్యాట్రిక్ కొట్టిన కమలం పార్టీ.. కాంగ్రెస్‌కు 37 సీట్లు

ఖాతా తెరవని ఆప్... జెజెపి డక్ అవుట్

తప్పిన ఎగ్జిట్ పోల్స్ అంచనాలు

ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీ కసరత్తు.. సీఎంగా సైనీ కంటిన్యూ.!

ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగింది

కాంగ్రెస్ నేత జయరాం రమేష్

జులానాలో వినేష్ ఫోగట్ విజయం

90 స్థానాల్లో 48 కైవసం

వివరాలు 7లో..





## జమ్మూకాశ్మీర్‌లో కాంగ్రెస్+

90 స్థానాల్లో 49 కైవసం

42 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించిన నేషనల్ కాన్ఫరెన్స్

సీఎంగా ఒమర్ అబ్దుల్లా

ఫరూక్ అబ్దుల్లా

29 స్థానాల్లో బీజేపీ విజయం

6 సెగ్మెంట్లలో కాంగ్రెస్ గెలుపు

3 స్థానాలకే పరిమితమైన పిడిపి

జెపిసి, సిపిఐ (ఎం) పార్టీలకు చేరో స్థానం

ఇతరులకు 7 స్థానాలు కైవసం

## ఆంధ్రాకు అభయం



అన్ని విధాలా సహకారం అందిస్తాం.. బాబుకు మోదీ హామీ

స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కృషి

జగన్ హయాంలో అస్తవ్యస్తంగా ఆర్థిక రంగం

పూర్తిగా కోలుకునేందుకు కేంద్రం మద్దతు కావాలి

స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు అన్నివిధాలా చర్యలు

రెండేళ్లలో పోలవరం, భోగాపురం విమానాశ్రయం

డిసెంబరు నుంచి రాజధాని పనులు వేగవంతం

రెండోరోజూ అమిత్ షా, నిర్మల, గడ్కరీ, పీయూష్, కుమారస్వామి, హర్దీప్‌సింగ్‌తో సీఎం చర్చలు

మీడియాకు వివరాలు వెల్లడించిన చంద్రబాబు

2

## ఆంధ్రప్రదేశ్‌కు బుల్లెట్ ట్రైన్



వివరాలు 2లో..

బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, అమరావతిని కలుపుతూ ఏర్పాటు

దీనికోసం ప్రత్యేకంగా రైల్వే ట్రాక్

పూర్తి ప్రతిపాదనల తర్వాత ప్రకటన

ఢిల్లీలో ఎంపీలకు వెల్లడించిన చంద్రబాబు

## కమనీయం గోవిందుడి గరుడోత్సవం

ఇష్ట వాహనంపై భక్తకోటికి సర్వాంతర్యామి దర్శనం

వజ్ర, స్వర్ణాభరణాలతో తేజోమూర్తిగా మలయప్ప

మాడవీధుల్లోని గ్యాలరీల్లోకి దాదాపు 2 లక్షల మంది

భక్తులు దూసుకురావడంతో తోపులాటలు

ఉదయం మోహినీ అవతారంలో స్వామి విహారం



2

## రూ.4,500 కోట్లతో 30వేల అభివృద్ధి పనులు



14 నుంచి భూమి పూజలు

సంక్రాంతిలోగా పనులు పూర్తి చేసుకోవాలి

'పల్లె పండగ' కార్యక్రమంపై కలెక్టర్లతో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

**అమరావతి, అక్టోబర్ 8 (మనం న్యూస్) :** సమగ్ర గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా ఈనెల 14 నుంచి ప్రారంభించే పల్లె పండగ వారోత్సవాల్లో రూ.4,500 కోట్లతో 30 వేల అభివృద్ధి పనులకు భూమి పూజ చేయనున్నట్లు ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ వెల్లడించారు. రూ.2,239 కోట్ల విలువైన 26,715 పనులకు కలెక్టర్లు ఇప్పటికే అనుమతులిచ్చారని, మిగిలిన పనులకు త్వరితగతిన అనుమతులివ్వాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా పల్లె పండగ వారోత్సవాల నిర్వహణపై - మిగతా 2లో...

## ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి వేడుకలు



మహాలక్ష్మిగా దర్శనమిచ్చిన అమ్మవారు

నేడు మూలా నక్షత్రం.. అందరికీ సర్వదర్శనం

నేడు సీఎం రాక సందర్భంగా పటిష్ట ఏర్పాట్లు

పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం చంద్రబాబు దంపతులు

వివరాలు 2లో..

## ఆహార భద్రతకు ప్రాధాన్యం



ప్రమాణాల నిర్ధారణ సంస్థ ఎఫ్ఎస్ఎస్ఏఐతో ఒప్పందం

**అమరావతి, అక్టోబర్ 8 (మనం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో ఆహార భద్రత పెంపొందించేందుకు ఏపీ ప్రభుత్వం - మిగతా 2లో...

## ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి వేడుకలు

**విజయవాడ, అక్టోబర్ 8 (మనం న్యూస్):** ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనక దుర్గాదేవి మంగళవారం మహాలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారు జామునుంచే బారులు దీరారు. దసరా నవరాత్రి ఉత్సవాలు ఆరో రోజు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, పోలీసులు భక్తుల కు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా బందోబస్తును నిర్వహించారు. నవరాత్రులలో ఏడవ రోజు బుధవారం మూల నక్షత్రం కావడంతో అమ్మవారు సరస్వతి దేవి అలంకారం లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. అమ్మవారికి బుధవారం మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల మధ్య ప్రభుత్వం తరపున ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. శరన్నవరాత్రుల్లో అమ్మవారు.. తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తారు. ఆ క్రమంలో ఏడో రోజు అంటే ఆశ్వయుజ మాస శుక్ల పక్ష సప్తమి రోజు దుర్గమ్మవారు.. సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. చదువు, విజ్ఞానం, సంగీతం, కళలకు దేవతగా సరస్వతి దేవిని భక్తితో కొలుస్తారు. ఓం శ్రీసరస్వతీ దేవియే నమ: అనే మంత్రం ఈ రోజు చదువుకోవాలి. ఈ రోజు.. అమ్మవారికి అటుకులు, బెల్లం, శనగపప్పు, కొబ్బరి ప్రసాదంతోపాటు దద్యోజనాన్ని నైవేద్యంగా సమర్పించాలి. ఇక సరస్వతి దేవిని తెలుపు రంగు చీరతో అలంకరిస్తారు. అయితే అమ్మవారి జన్మ నక్షత్రం.. మూలా రోజున అమ్మవారిని దర్శించుకుంటే.. శుభ ఫలితాలు కలుగుతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తా రు. ఇక ఈ రోజు అమ్మవారిని పూజించ డం వల్ల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారని విశ్వసిస్తారు. శరన్నవరాత్రుల్లో మూల నక్షత్రం రోజు సరస్వతి దేవిని ఆరాధిస్తారు. సప్తమి తిథి సరస్వతి అమ్మవారిది. ఇక అష్టమి దుర్గాదేవి. నవమి, మహార్నవమి మహిషాసుర మర్ధిని పూజిస్తారు. మూల నక్షత్రం ఉన్నప్పుడే సరస్వతి దేవిగా దుర్గమ్మను అలంకరించి.. పూజిస్తారు. మరోవైపు విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో దుర్గమ్మ వారు.. బుధవారం సరస్వతి దేవిగా దర్శనమివ్వనున్నారు. ఈ నేపథ్యంలో అమ్మవారి జన్మ నక్షత్రం రోజు.. లక్షలాది మంది భక్తులు ఇంద్రకీలాద్రికి పోటెత్తనున్నారు. ఇప్పటికే గత ఆరు రోజులుగా వివిధ రూపాల్లో దర్శమిస్తున్న అమ్మవారిని దర్శించుకునేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విజయవాడకు తరలి వస్తున్నారు.

## 16 నుంచి సాగునీటి సంఘాల ఎన్నికలు

**అమరావతి, అక్టోబరు 8 (మనం న్యూస్):** 'ఈ నెల 16 నుంచి సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరగనున్నాయి. వాటిని సమర్ధవంతంగా నిర్వహించాలి. రాష్ట్రంలో 6,219 సాగునీటి సంఘాలకు, 252 డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు, 56 ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు పూర్తి చేయాలి. ఈ మొత్తం ప్రక్రియను 40 రోజుల్లో పూర్తి చేయాలి' అని మంత్రి నిమ్మల రామానాయుడు సూచించారు. వెలగపూడి సచివాలయంలోని తన చాంబర్ నుంచి మంగళవారం మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్, ఇంజనీర్ ఇన్ చీఫ్ ఎం.వెంకటేశ్వరరావు, జిల్లాల కలెక్టర్లు, జల వనరుల శాఖ చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. 'కార్డులున్న కౌలుదారులు కూడా ఓటింగ్కు అర్హులే. కౌలు కార్డులు లేని చోట ఒరిజినల్ భూ యాజమానులు ఓటర్లుగా ఉంటారు. జిల్లా కలెక్టర్లు సమస్యాత్మక సంఘాలను గుర్తించాలి. శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టాలి. లోకలైజేషన్ పూర్తయిన కొత్త ప్రాజెక్టుల ప్రతిపాదనలను కూడా జిల్లా కలెక్టర్లు, కమిషనర్కు పంపాలి. పునర్విభజన పూర్తయ్యాక రెవెన్యూ శాఖ ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తుంది.

# ఆంధ్రాకు అభయం



**న్యూఢిల్లీ, అక్టోబరు 8 (మనం న్యూస్) :** గత ఐదేళ్ల పాలనలో జరిగిన ఆర్థిక అరాచకాల వల్ల అతలాకుతలమైన ఏపీ ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించేందుకు కేంద్రం అన్ని విధాలా సహకరించాలని ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ను కోరినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఏపీ ఆర్థికంగా పూర్తిగా కోలుకునేందుకు అవసరమైన మద్దతు అందిస్తానని ప్రధాని హామీ ఇచ్చినట్లు చంద్రబాబు చెప్పారు. రాష్ట్రాభివృద్ధికి అవసరమైన జాతీయ రహదారుల ప్రాజెక్టులను మంజూరు చేయాలని, అమరావతి రాజధానిలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను వేగవంతం చేయాలని, పీఎంయూవై కింద కేటాయింపులను పెంచాలని ప్రధానిని కోరినట్లు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు మొదటి దశ మరో రెండేళ్లలో పూర్తవుతుందని, ఇందుకోసం కేంద్రం రూ.12,500 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. త్వరలో కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం ప్రారంభమవుతుందని చెప్పారు. రాజధాని అమరావతి నిర్మాణానికి ప్రపంచబ్యాంకు, ఏడీబీ (ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకు) నుంచి రూ.15 వేల కోట్లు త్వరలో మంజూరు కానున్నాయని తెలిపారు. రాజధాని పనులు డిసెంబరు నుంచి ప్రారంభమవుతాయని చెప్పారు. విశాఖపట్నం ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించకుండా అవసరమైన అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. విశాఖ ఉక్కును తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీకగా అభివర్ణించారు. మరో రెండేళ్లలో భోగాపురం విమానాశ్రయం ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. హైదరాబాద్-విజయవాడ ఎక్స్ప్రెస్ వేను నాలుగు నుంచి ఎనిమిది లేన్లకు పెంచాలని, హైదరాబాద్ నుంచి అమరావతికి మరో గ్రీన్ఫీల్ ఎక్స్ప్రెస్ హైవేను ప్రతిపాదించినట్లు తెలిపారు. మచిలీపట్నం రేవును తెలంగాణకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు వీలుగా చర్యలు తీసుకుంటామని చంద్రబాబు చెప్పారు. భోగాపురంలోనే సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ మరో రెండేళ్లలో ఏర్పడుతుందని తెలిపారు. బీపీసీఎల్ రిఫైనరీని ఎక్కడ ఏర్పాటు చేయాలన్న దానిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కమిటీ నిర్ణయిస్తుందని, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నంతో సహా నాలుగు ప్రాంతాలు పరిశీలనలో ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. తన రెండ్రోజుల ఢిల్లీ పర్యటనపై మంగళవారం సాయంత్రం చంద్రబాబు విలేకరులతో మాట్లాడారు.

### వారసత్వంగా చెత్త మిగిల్చాడు

''జగన్ ఆర్థిక అకృత్యాల వల్ల అడుగడుగునా ఏపీ ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రధానికి వివరించాను. స్వచ్ఛభారత్ పథకాన్ని కూడా జగన్ నీరుగార్చారు. వారసత్వంగా ఆయన 85 లక్షల టన్నుల చెత్తను మిగిల్చిపోయారు. జగన్ హయాంలో జరిగిన విధ్వంసాన్ని సరిదిద్ది 2047 వరకు ఏపీని స్వర్ణాంధ్రప్రదేశ్గా రూపుదిద్దే దిశలో లక్ష్యాన్ని ప్రధానికి వివరించాను. జగన్ సర్కారు కేంద్ర పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్లు విడుదల చేయ్యలేదు. ఏ మంత్రిత్వ శాఖకు వెళ్లి నిధులు అడిగినా యూటిలిటీ సర్టిఫికెట్లు(యూసీ)లు అడుగుతున్నారు. జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులతో సహా కేంద్రం తలపెట్టిన ఏ ప్రాజెక్టుకూ జగన్ ప్రభుత్వం భూమి కేటాయించలేదు. మ్యాచింగ్ గ్రాంట్లను కూడా విడుదల చేయలేదు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం రూ. 10.50 లక్షల కోట్లు అప్పు చేసింది. ఎఫ్ఆర్బీఎం కింద కూడా అప్పులు చేసే పరిస్థితి లేదు''

### పంచాయతీరాజ్ను నాశనం చేశారు

''రాష్ట్రంలో పంచాయతీ రాజ్ వ్యవస్థను నాడు నాశనం చేశారు. ఆర్థిక సంఘం కేటాయించిన నిధులను కూడా ఇవ్వలేదు. ఉపాధి హామీ డబ్బులను నాటి వైసీపీ ప్రభుత్వం ఖర్చు చేయలేదు. విశాఖపట్నం రైల్వే జోన్కు కూడా గత ప్రభుత్వం భూమి కేటాయించలేదు. మేం అధికారంలోకి రాగానే కేంద్రాన్ని సంప్రదించి అనువైన భూమిని కేటాయించాం. డిసెంబరులో ప్రధాని చేతుల మీదుగా రైల్వేజోన్ ప్రారంభమవుతుంది''

### స్టీల్ప్లాంట్ పరిరక్షణకు సమగ్ర ప్యాకేజీ

''విశాఖ స్టీల్ప్లాంట్ను ప్రైవేటీకరణ చేయకుండా శాయశక్తులా నేను ప్రయత్నిస్తున్నాను. కేంద్రం కూడా సహకరించడానికి సిద్ధంగా ఉంది. తెలుగు ప్రజల ఆత్మగౌరవం, మనోభావాలకు సంబంధించిన స్టీల్ప్లాంట్ పరిరక్షణ కోసం కేంద్రం నుంచి సమగ్ర ప్యాకేజీ అవసరం. స్టీల్ ప్లాంట్ సమస్య పరిష్కారంలో ఉన్న ఇబ్బందులను తొలగించేందుకు కృషి చేస్తున్నాం. పరిపాలన వైఫల్యం, కొన్ని తప్పుడు నిర్ణయాల వల్ల స్టీల్ ప్లాంట్ ఇబ్బందులలో పడింది. స్టీల్ ప్లాంట్ను తిరిగి గాడిలో పెట్టేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం. ప్లాంట్ను సెయిల్లో విలీనం చేయడం ఒక పరిష్కార విధానం. అయితే అందుకు సెయిల్, కేంద్రప్రభుత్వం ఒప్పుకోవాల్సి ఉంటుంది. సాధుకొండ, ఎర్రకొండ, గడ్చిరోలిలో ఐరన్ ఓర్ ఉంది. సెయిల్ మాదిరి వైజాగ్ స్టీల్ ప్లాంట్కు ఐరన్ ఓర్ను కేటాయిస్తే ప్రధాన సమస్య పరిష్కారమవుతుంది. స్టీల్ ప్లాంట్కు సంబంధించిన జటిల సమస్యలపై కేంద్ర ఉక్కు మంత్రి జేడీ కుమారస్వామితో చర్చించాను''

### స్కీమ్లకు ఏఐ సంధానం..

''రాష్ట్రంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)ను ఉపయోగించి ప్రభుత్వ పథకాలు రియల్టైంలో ప్రజలకు చేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇందులోభాగంగా విద్యార్థుల భవిష్యత్తుకు, ప్రజల ఆరోగ్య రికార్డులను నమోదు చేసేందుకు, ప్రభుత్వ పనితీరును మెరుగుపర్చేందుకు ఈ టెక్నాలజీని వినియోగించనున్నాం. ఏపీలో ఐటీ నైపుణ్యం, డిజిటల్ అక్షరాస్యతను పెంచేందుకు జాతీయ ఎలక్ట్రానిక్స్ సమాచార సంస్థను నెలకొల్పాలని నేను చేసిన ప్రతిపాదనను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ అంగీకరించారు. ఏపీని సెమీకండక్టర్ పరిశ్రమలకు కేంద్రంగా మార్చాలని నేను కోరాను. వాల్తేరు డివిజన్ను యథాతథంగా కొనసాగిస్తూ దక్షిణ కోస్తా రైల్వే జోన్ను ఏర్పాటు చేయడంపై అశ్వినీ వైష్ణవ్తో వివరంగా చర్చించాను.

రెండేళ్లలో విశాఖ నుంచి అమరావతికి కొత్త రైల్వే లైన్ ఏర్పాటవుతోంది. చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, అమరావతి మధ్య హైస్పీడ్ రైల్వే కారిడార్ను అభివృద్ధి చేయడం, బుల్లెట్ ట్రైన్లను ప్రవేశపెట్టడంపై చర్చించాం. మచిలీపట్నం నుంచి అమరావతి మధ్య, నరసాపూర్- మచిలీపట్నం, రేపల్లె- బాపట్ల మధ్య కొత్త రైల్వే లైన్లు మంజూరు చేయాలని కోరాను'' అని చంద్రబాబు తెలిపారు.

# కమనీయం గోవిందుడి గరుడోత్సవం

**తిరుమల, అక్టోబరు 8 (మనం న్యూస్) :** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో అత్యంత ప్రధానమైన గరుడ వాహనసేవ మంగళవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. సర్వాంతర్యామి రూపంలో మలయప్ప వజ్రవైఢూర్యాభరణాల అలంకరణతో తన ఇష్టవాహనమైన గరుడుడిని అధిరోహించి భక్తకోటికి దర్శనమిచ్చారు. మధ్యాహ్నం 12 గంటలకే నాలుగు మాడవీధుల్లోని గ్యాలరీలన్నీ భక్తులతో నిండిపోయాయి. ఆ తర్వాత మాడవీధుల గేట్లను మూసివేశారు. సాయంత్రం శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో మలయప్పకు పట్టుపీతాంబరాలు, వజ్ర, స్వర్ణాభరణాలను అలంకరించి విశేష సమర్పణ అనంతరం వాహన మండపానికి వేంచేపు చేశారు. మలయప్పను గరుడుడిపై అధిష్టింపజేసి విశేషమైన ఆభరణాలు, భారీ గజమాలతో తేజోమయంగా అలంకరించారు. భక్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈసారి గరుడ వాహనసేవను సాయంత్రం 6.30 గంటలకే ప్రారంభించారు. వాహన మండపం తెర తీయగానే ఒక్కసారిగా భక్తులు పెద్దపెట్టున చేసిన గోవింద నామస్మరణతో సప్తగిరులు మార్మోగాయి.

### అదనపు క్యూలైన్ల వద్ద తోపులాటలు

దాదాపు 2లక్షల మంది గ్యాలరీల్లోకి చేరడంతో ప్రవేశ మార్గాలన్నీ మూసివేశారు. ఎలాగైనా మాడవీధుల్లోకి ప్రవేశించాలని కొంతమంది గేట్లు ఎక్కి దూకగా, మరికొంత మందిని పోలీసులు అడ్డుకున్నారు. ఎస్వీ మ్యూజియం ప్రాంతంలో భక్తులను విపరీతంగా నెట్టారు. మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు అని కూడా లేకుండా లాగేయడంతో మాడవీధుల్లోకి రాలేకపోయిన భక్తుల్లో కొంతమంది భద్రతా సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. గ్యాలరీలలోకి వెళ్లే అవకాశం లేకపోవడంతో భక్తులు గరుడ వాహన దర్శనం కోసం ఏర్పాటు చేసిన అదనపు క్యూలైన్లపైనే ఆధారపడ్డారు. భారీగా ప్రవేశమార్గాల వద్దకు చేరుకున్నారు. వల్లభాచార్యమఠం, రాఘవేంద్రమఠం ముందున్న ఎంట్రీ పాయింట్ల వద్ద చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్ర అగచాట్లు పడ్డారు. లోపలికి ప్రవేశించేందుకు భక్తులు ముందుకు దూసుకురావడంతో తోపులాటలు జరిగాయి. ఈ క్రమంలో తీవ్ర ఒత్తిడి భరించలేక పలువురు భక్తులు ఆర్తనాదాలు చేశారు. సుమారు గంటన్నర పాటు ఈ పరిస్థితి కొనసాగింది. తర్వాత పోలీసు ఉన్నతాధికారులు రద్దీని క్రమబద్ధీకరించారు.

### శృంగార రసాధి దేవతగా స్వామి

బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామి శృంగారరసాధి దేవతగా భక్తకోటికి దర్శనమిచ్చారు. ఉదయం 8 నుంచి 10 గంటల వరకు అతిలోకసుందరిఅయిన మోహినీ రూపాన్ని దాల్చి మలయప్ప శ్రీకృష్ణస్వామి సరసన తిరువీధుల్లో విహరించారు. కలియుగ దేవదేవుడు నాచ్చియార్ తిరుకోలంగా పిలిచే బంగారు చిలుకను చేతపట్టుకున్నారు. శ్రీవిల్లిపుత్తూరు మాలలను ధరించారు. శ్వేత వస్త్రధారణతో దంతపల్లకీలో ఆశీనులయ్యారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం స్వామి హనుమంత వాహనం, రాత్రి గజ వాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షిస్తారు. సాయంత్రం 4నుంచి 5 గంటల మధ్య స్వర్ణ రథోత్సవం నిర్వహిస్తారు.

# రూ.4,500 కోట్లతో 30వేల అభివృద్ధి పనులు

కలెక్టర్లు, ఇతర జిల్లా అధికారులతో సచివాలయం నుంచి ఉప ముఖ్యమంత్రి పవన్కల్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. 'ఉపాధి హామీ పథకం కింద ఈ ఏడాది రూ.4,500 కోట్ల పనులకు గ్రామ సభల్లో పంచాయతీలు తీర్మానాలు చేశాయి. కలెక్టర్లు ఆమోదించిన పనులు వారోత్సవాల్లో ప్రారంభించాలి. వీటి నిర్వహణలో పారదర్శకత, ప్రజల్లో జవాబుదారీతనం పెంచేందుకు పండగ వాతావరణంలో భూమి పూజ చేయాలని సంకల్పించాం. కార్యక్రమానికి ఎమ్మెల్యేలను పిలిచి పనులకు శంకుస్థాపనలపై రోజువారీ రూట్ మ్యాప్లు సిద్ధం చేయాలి. గ్రామ సచివాలయం, ఉపాధి హామీ, ఇతర అనుబంధ ప్రభుత్వశాఖల సిబ్బంది హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలి. వారోత్సవాల్లో ప్రారంభించిన పనులతోపాటు ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులు సంక్రాంతిలోగా పూర్తి చేసి మళ్లీ సంబరాలు చేసుకోవాలి. పనుల వివరాలు ప్రజలందరికీ తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయాలి' అని ఉప ముఖ్యమంత్రి సూచించారు.

### పంట కుంటలు, గోకులాల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యం

'ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనుల్లో పండ్ల తోటలు, పంట కుంటలు, గోకులాలు వంటి ఆస్తుల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యమివ్వాలి. నీటి ఎద్దడి గ్రామాల్లో చెక్ డ్యాంలు, కుంటలు నిర్మించి భవిష్యత్తులో నీటి ఎద్దడి లేకుండా చూడాలి. కూలీలకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన వేతన రేటు రూ.300 వచ్చేలా చూడాలి. పని ప్రదేశంలో కూలీలు మృతి చెందినా.. పూర్తిగా అంగవైకల్యానికి గురైనా ఆ కుటుంబానికి రూ.50 వేల నష్ట పరిహారం అందించాలి' అని కలెక్టర్లకు ఉప ముఖ్యమంత్రి సూచించారు.

### 100 రోజుల్లో 1.07 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించాం

'ఉపాధి హామీ పథకంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో 1.07 లక్షల కుటుంబాలకు 466 లక్షల పని దినాలు కల్పించాం. 46,745 ఎకరాల రైతు భూముల్లో ఉద్యానవన పంటల మొక్కలు నాటించాం. ఈ ఏడాది మే 20 నుంచి కూలీలకు రావలసిన రూ.2,081 కోట్ల వేతనాల బకాయిలు చెల్లించాం. మునుపెన్నడూ లేని విధంగా అందరి సహకారంతో ఆగస్టు 23న 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకే రోజున గ్రామ సభలు నిర్వహించి 'వరల్ రికార్డ్ యూనియన్' అవార్డు అందుకున్నాం. అందరి సహకారంతోనే ఇది సాధ్యమైంది. ఇదే స్ఫూర్తితో పల్లె పండగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి' అని పవన్కల్యాణ్ పిలుపునిచ్చారు.

## ఆహార భద్రతకు ప్రాధాన్యం

మొదటి పేజీతరువాయి...

కీలక అడుగు వేసింది. ఆహార భద్రత, ప్రమాణాల నిర్ధారణ సంస్థ ఎఫ్ఎస్ఎస్ఏఐతో చంద్ర బాబు సర్కార్ కీలక ఒప్పందం కు దుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం రాష్ట్రంలో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా రూ.88కోట్లతో ల్యాబ్స్ ఏర్పాటు చేయనుంది. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆహార భద్రత, ప్రమాణాల్లో రాష్ట్రం ర్యాంకు పూర్తిగా దిగజారడంతో సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఢిల్లీలోని ఈఎఎఐ కేంద్ర కార్యాలయంలో ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సమక్షంలో ఒప్పందం జరిగింది. ఈ మేరకు రూ.88కోట్లతో ల్యాబ్స్ ఏర్పాటు, మౌలిక వసతులు, సిబ్బందికి తగిన శిక్షణ ఇచ్చేలా ఎఫ్ఎస్ఎస్ఏఐ ఒప్పందం కుదిరింది. దీనిలో భాగంగా విశాఖపట్నం, తిరుమల, కర్నూలులో ఉన్నతస్థాయి మైక్రో బయాలజీ ల్యాబ్స్ ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఐదు ప్రాథమిక ల్యాబ్స్, 15మొబైల్ ల్యాబ్స్ కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఒక్కొక్క ఉన్నతస్థాయి ల్యాబ్లో రూ.21కోట్లతో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. ఇటీవల రాష్ట్రంలో ఆహార భద్రత, ప్రమాణాలపై సమీక్ష నిర్వహించిన మంత్రి సత్య కుమార్కు ఆహార పదార్థాల్లో కల్తీ, రసాయనాలు వినియోగాన్ని గురించి అధికారులు వివరించారు. రసాయనాలు ఉపయోగించడం వల్ల క్యాన్సర్ బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతున్నట్లు అధికారులు వెల్లడించారు. అలాగే పలు రకాల రోగుల బారిన ప్రజలు పడుతున్నారని మంత్రికి అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆహార భద్రత, ప్రమాణాలపై మంత్రి సత్య కుమార్ ప్రత్యేక దృష్టి సారించారు. దీనిలో భాగంగానే ఒప్పందం జరిగింది. రాష్ట్రంలో15ప్రాథమిక, మూడు ఉన్నతస్థాయి మైక్రో బయాలజీ లాబ్స్ సహా 15 మొ?బైల్ ల్యాబ్స్ ఏర్పాటు అయితే ఆహార పదార్థాల కల్తీ, రసాయన వినియోగాన్ని అరికట్టే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా మొబైల్ ల్యాబ్స్ ద్వారా కూరగాయల మార్కెట్ల్లో తనిఖీలు చేసే అవకాశం లభిస్తుంది. అలాగే రద్దీగా ఉండే ఆలయాల ప్రాంతాల్లో ఇకపై ముమ్మర తనిఖీలు నిర్వహించడానికి, ఆహార వ్యాపారులకు అవగాహన పెంచేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపనుంది.

## ఆంధ్రప్రదేశ్కు బుల్లెట్ ట్రైన్

**అమరావతి, అక్టోబర్ 8 (మనం న్యూస్):** ఆంధ్రప్రదేశ్కు బుల్లెట్ ట్రైన్ను కేంద్ర రైల్వే శాఖ ప్రతిపాదించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు.... రాష్ట్ర ఎంపీలకు ఈ విషయం వెల్లడించారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన అక్కడ రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ను కలిసి వివిధ విషయాలపై మాట్లాడారు. అనంతరం ముఖ్యమంత్రి ఢిల్లీలో అందుబాటులో ఉన్న కొందరు కూటమి ఎంపీలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో బుల్లెట్ ట్రైన్ ప్రతిపాదన గురించి చెప్పారు. దేశంలో మొదటి బుల్లెట్ ట్రైన్ను కేంద్ర ప్రభుత్వం ముంబై నుంచి అహ్మదాబాద్కు నడపాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన పనులు వేగంగా నడుస్తున్నాయి. దేశవ్యాప్తంగా మొత్తం ఏడు మార్గాల్లో ఈ హై స్పీడ్ రైళ్లను నడపాలని రైల్వే శాఖ గతంలో నిర్ణయించింది. ఇందులో దక్షిణాదిలో రెండు మార్గాలు ఉన్నాయి. చెన్నై నుంచి బెంగళూరు మీదుగా మైసూరు వరకూ ఒక ట్రైన్, ముంబాయి నుంచి హైదరాబాద్కు మరో ట్రైన్ను ఇందులో ప్రతిపాదించారు. మొదటి దశ ప్రతిపాదనల్లో ఆంధ్రప్రదేశ్ లేదు. కాని తాజాగా ఏపీని కూడా ఇందులో చే ర్చినట్లు ముఖ్యమంత్రి.... ఎంపీలకు తెలిపారు. దక్షిణాదిలో బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, అమరావతి నగరాలు కలిసేలా బుల్లెట్ రైళ్లు నడపడానికి ప్రతిపాదనలు తయారవుతున్నాయని ఆయన చెప్పారు. దీని కోసం ప్రత్యేకంగా రైల్వే ట్రాక్ వేయాల్సి ఉంటుందని, పూర్తి ప్రతిపాదనలు సిద్ధమైన తర్వాత రైల్వే శాఖ వివరాలు వెల్లడిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## రామాయపట్నంపై బీపీసీఎల్ మొగ్గు

మొదటి పేజీతరువాయి...

రూ.అరవై వేల కోట్ల పెట్టుబడితో భారీ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసే ప్రయత్నాల్లో ఉన్న భారత్ పెట్రోలియం కంపెనీ... రామాయపట్నంపై మొగ్గు చూపుతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఎంపీలకు తెలిపారు. ఈ కంపెనీ తన రిఫైనరీ ఏర్పాటుకు మూడు రాష్ట్రాలను పరిశీలించింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ను ఎంపిక చేసుకొంది. ఏపీలో మూడు ప్రాంతాలను ఆ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. మచిలీపట్నం, రామాయపట్నం, మూలపాడు (శ్రీకాకుళం) పోర్టు ప్రాంతాలను ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ మూడు ప్రాంతాలను పరిశీలించిన తర్వాత ఆ కంపెనీ.... రామాయపట్నం వైపు మొగ్గు చూపుతోందని ముఖ్యమంత్రి వెల్లడించారు. రామాయపట్నం నెల్లూరు జిల్లాలో కందుకూరు ప్రాంతంలో ఉంది. వెయ్యి ఎకరాల్లో రూ. అరవై వేల కోట్ల పెట్టుబడితో వచ్చే ఈ రిఫైనరీ ఆ ప్రాంత స్వరూపాన్ని మార్చివేసే అవకాశాలు ఉన్నాయి. ఈ రిఫైనరీ ఏర్పాటుకు మచిలీపట్నం పోర్టు ప్రాంతాన్ని ఎంపిక చేసే అవకాశాలు పరిశీలించాలని బందరు ఎంపీ బాలశౌరి ఈ సమావేశంలో ముఖ్యమంత్రిని కోరారు. బీపీసీఎల్ తనకు నచ్చిన ప్రాంతాన్ని తాను ఎంపిక చేసుకొంటుందని ముఖ్యమంత్రి ఆయనకు చెప్పారు.

### గ్రీన్ హైడ్రోజన్లో లక్ష కోట్ల పెట్టుబడి

విశాఖపట్నం ప్రాంతంలో రూ. లక్ష కోట్ల పెట్టుబడితో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు రాబోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టు వస్తోందని, దేశంలోనే ఇది అతి పెద్ద ప్రాజెక్టని ఆయన వెల్లడించారు. పునరుత్పాదక ఇంధనాల్లో ఇది కొత్త తరం టెక్నాలజీకి సంబంధించిందని, ఇక్కడ ఉత్పత్తి అయిన గ్రీన్ హైడ్రోజన్ను ఎగుమతి చేయడానికి కూడా అవకాశాలు ఉన్నాయని ఆయన ఎంపీలకు చెప్పారు.

## శారదా పీఠంపై రాష్ట్రపతికి తెలుగు శక్తి ఫిర్యాదు

- భూముల కేటాయింపుపై విచారణ సిబిఐ జరిపించాలని విజ్ఞప్తి
- రాష్ట్రపతి భవన్లో ఫిర్యాదు లేఖ అందజేత
- చంద్రబాబు నాయుడుతో ఢిల్లీలో భేటీ అయిన బి.వి.రామ్
- శారదా పీఠానికి భీమిలిలో కేటాయించిన 15 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవాలి
- ఆ భూమిని విశాఖలోని పాత్రికేయులకు అందజేయాలని బి.వి.రామ్ విజ్ఞప్తి

**విశాఖపట్నం/ ఢిల్లీ, అక్టోబర్ 08(మనం న్యూస్) :** అనధికార శారదా పీఠానికి అక్రమంగా భూముల కేటాయింపు అంశం పై సీబీఐ ద్వారా విచారణ జరిపించాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్.భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ కు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలోనే ఆయన మంగళవారం రాష్ట్రపతి భవన్ లో ఫిర్యాదు లేఖను అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్లో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం, తెలంగాణలో గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నూ అనధికార శారదా పీఠానికి వివిధ ప్రాంతాల్లో అక్రమంగా భూములు కేటాయించిన విషయాన్ని రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్లానన్నారు. శారదా పీఠం హిందూ ధార్మిక సంస్థల నుంచి ఎటువంటి గుర్తింపు పొంద లేదన్నారు. అయినప్పటికీ అప్పటి ముఖ్యమంత్రులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి భీమిలిలో 15 ఎకరాల భూమిని, కె.చంద్రశేఖరరావు హైదరాబాదులోనూ విలువైన భూములను కేటాయించారన్నారు. అంతేకాకుండా తిరుమల తిరుపతి కొండల పై కూడా టీటీడీ అభ్యంతరాలు వ్యక్తం చేసినా అప్పటి వైసిపి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించిందని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలోనే సిబిఐ ద్వారా శారదా పీఠం అక్రమాల పై విచారణ జరిపించి.. తద్వారా హిందూ ధర్మ పరిరక్షణ కోసం నిజాయతీగా పనిచేస్తున్న సంస్థలను రక్షించాలని రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశామన్నారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కూడా ఢిల్లీలో వినతిపత్రాన్ని అందజేశామని.. శారదా పీఠానికి భీమిలిలో కేటాయించిన 15 ఎకరాల భూమిని విశాఖలోని పాత్రికేయులకు కేటాయించాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ భీమేష్, జి.వీరభద్రరావు, సునీల్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్యాలయాన్ని అకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- పారిశుధ్యంపై అధికారులకు దిశా నిర్దేశం
- రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న ఇండ్లు సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్





**హుజూర్ నగర్,అక్టోబర్ 08(మనం న్యూస్) :** హుజూర్ నగర్ మున్సిపల్ కార్యాలయాన్ని మంగళవారం అకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పట్టణంలోని 4వార్డులో ప్రభుత్వం ఎంపిక చేసిన పైలెట్ ప్రాజెక్టు ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను అధికారులు ఇటీవల నిర్వహించారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేలో సేకరించిన వివరములను ఆన్ లైన్ డేటా ఎంట్రీని పరిశీలించారు.అనంతరం కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పారిశుద్ధ్యంపై,మంచినీటి సరఫరా పై సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం పట్టణంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రామస్వామి గుట్టవద్ద ఆదర్శ కాలనీ గృహ నిర్మాణ సముదాయ ములను పరిశీలన చేసి సకాలములో ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని అలాగే ఇండ్ల నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని హౌసింగ్ శాఖ అధికారులను ఆదేశించిచారు.ఈసమావేశములో హుజూర్ నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు,డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి రాజేందర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ షేక్ యాకూబ్ పాషా,హౌసింగ్ శాఖ అధికారులు, సీనియర్ అసిస్టెంట్ రంగారావు,శానిటరి ఇన్స్ పెక్టర్ అశోక్, రాజశేఖర్, మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నార

## ఘనంగా ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**తిరుమలగిరి(సాగర్) అక్టోబర్ 08 (మనం న్యూస్) :** తిరుమలగిరి సాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమావత్ కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మంగళవారం మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో కార్యకర్తల నడుమ కేక్ ను కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగార్జునసాగర్ యువ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడి కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో హాలియా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ లు శ్రావణ్ కుమార్ రెడ్డి, పాపిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాండు నాయక్, రాములు నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు నెమలి శ్రీధర్ రెడ్డి, నగేష్ నాయక్, సురేష్ నాయక్, శ్రీను నాయక్, కొర్ర శంకర్ నాయక్, ముని నాయక్, కిషన్ నాయక్, లక్పతి నాయక్, నాగేండ్ల భాస్కర్ రెడ్డి, అనుముల సాలయ్య, షేక్ అక్రమ్, అనంతరెడ్డి, నాగేశ్వరరావు, షేక్ సిద్దావలి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా రాపోలు పరమేశ్



**తిరుమలగిరి (సాగర్) అక్టోబర్ 08 (మనం న్యూస్) :** ప్రోగ్రె సివ్ రికగ్నైస్డ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా మిర్యాలగూడ నివాసి ఉపాధ్యాయుడు రాపోలు పరమేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం హైదారాబాద్ శామీర్ పేటలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో పిఆర్టియు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈయన ప్రస్తుతం కేతేపల్లి మండలం భీమవరం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు శక్తి వంచన లేకుండా కృషిచేస్త అన్నారు.తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు ఫణికుమార్, ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి, కేతేపల్లి మండల పిఆర్ టి యు అధ్యక్షుడు కోమటి వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జిల్లా రమేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## డీఎస్సీలో ఉత్తమ ప్రతిభ

**నకిరేకల్, అక్టోబర్ 08(మనం న్యూస్) :** ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో నకిరేకల్ పట్టణానికి చెందిన పుట్ట శ్రీలత ఎస్జీటీలో 77.47 మార్కులతో జిల్లాస్థాయిలో 32వ ర్యాంకు సాధించి ప్రతిభ చాటింది. పదవ తరగతి వరకు చందుపట్ల గ్రామంలోని జెడ్పీ హైస్కూల్లో.. ఇంటర్ నకిరేకల్ పట్టణంలోని దుర్గా కాలేజీలో, డీఈడీ ఏవీఎం కాలేజీలో చదివింది. ఇంటి వద్దనే ఉండి డీఎస్సీకి ప్రిపేర్ య్యానని. డీఎస్సీలో ఉత్తమ ర్యాంకు సాధించడానికి తన భర్త గుండు నాగరాజు, కుటుంబ సభ్యులు ఇచ్చిన ప్రోత్సాహం మరువలేనిదని మంగళవారం స్థానిక విలేకరులకు తెలిపింది.

# ఎమ్మార్పీఎస్,ఎమ్మెస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం



**కోదాడ,అక్టోబర్ 08(మనం న్యూస్) :** ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగ నియామకాలను భర్తీ చేయడాన్ని ఖండిస్తూ రేపు ఉదయం 10 గం సూర్యాపేట జిల్లా కేంద్రం అంబేద్కర్ విగ్రహం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శను జయప్రదం చేయాలని స్థానిక ఎమ్మెస్ కళాశాలలో ఎమ్మార్పీఎస్,ఎమ్మెస్ఎఫ్ నిదుర స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ,ఎమ్మెస్ఎఫ్ రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు మాదిగ,ఎమ్మెస్ఎఫ్ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ,ఎమ్మెస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగలు పాల్గొని మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పును స్వాగతించి ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి 11062 టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా అమలు చేయడం మాదిగ జాతికి నమ్మక ద్రోహం చేయడమే అవుతుందని, మాదిగల పట్ల రేవంత్ రెడ్డి వైఖరి నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరించినట్లు ఉందని అన్నారు.త్యాగాలు చేసి ముప్పై ఏళ్ళ పోరాటం ద్వారా సుప్రీం కోర్టు తీర్పుతో ఎస్సీ వర్గీకరణను సాధించుకుంటే ఆ ఫలాలు మాదిగలకు అందకుండా రేవంత్ రెడ్డి కుట్ర చేయడం దారుణమని అన్నారు.ఇంత అత్యవసరంగా టీచర్ పోస్టులు భర్తీ చేయాల్సిన అవసరం లేదని దీనికి రాజకీయంగా భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరిస్తూ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ రేపు 9 వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసన ధర్నా కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రం అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి కలెక్టర్ కార్యాలయం వరకు రేపు నల్ల జెండాలతో భారీ ప్రదర్శన జరిగే నిరసన కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామం నుండి మాదిగలు,వర్గీకరణ వాదులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కంభంపాటి అంజయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కుక్కల కృష్ణ మాదిగ,ఎమ్మార్పీఎస్ చిలుకూరు మండల అధ్యక్షులు మల్లెపంగు సూరి,ఎమ్మార్పీఎస్ నడిగూడెం మండల అధ్యక్షులు ముల్గూరి సైదులు మాదిగ,ఎమ్మార్పీఎస్ పట్టణ నాయకులు కంభంపాటి విష్ణు మాదిగ,సన్ని మాదిగలు పాల్గొన్నారు.

# మూసీ ప్రాంత ప్రజల సమస్యలు తీరెదెప్పుడు ..?

- సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేశం




**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 8 (మనం న్యూస్) :** మూసీ పరివాహక ప్రాంతం జల కాలుష్యంతో ప్రజల, పశుపక్ష్యాదుల మనగడకే ప్రమాదం ఏర్పడి వారి జీవనం, జీవితం, ఆరోగ్యం పాడవుతుంటే మూసీ కాలుష్యాన్ని నివారించి ప్రజలకు అన్ని రకాలుగా రక్షణ కల్పించవలసిన బాధ్యత పాలకులకు లేదా లేక అన్నీ తెలిసిన పట్టదా అని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం రాత్రి ఆత్మకూర్ ఎం మండల పరిధిలోని పల్లేర్ల గ్రామంలో సీపీఎం 14వ శాఖ మహాసభ నాయిని రాం రెడ్డి అధ్యక్షతన జరుగగా ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా మల్లేశం పాల్గొని మాటాడుతూ నూటికి నూరు శాతం మూసీ ప్రాంతమైన ఆత్మకూర్ ఎం మండలం ఒకపక్క మూసీ కాలుష్యంతో మరోపక్క పరిశ్రమల వాయు కాలుష్యంతో నీరు, భూమి, గాలి కాలుష్యంగా మారి ఆ నీటి వినియోగం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు మరియు చర్మవ్యాధులు కిడ్నీ వ్యాధులు గర్భిణీలకు గర్భస్రావం వంటి వాటికి ప్రజలు పెద్ద ఎత్తున గురవుతున్నారని అన్నారు. మూసీ జలాలతో పండిన పంటలు మొత్తం విషతుల్యము ఏర్పడుతున్నాయని శాస్త్రజ్ఞులు చెబుతున్నారని అన్నారు. మూసీ నీటిలో పెరిగిన చాపలు తింటే అనేక జబ్బులు వస్తాయని డాక్టర్స్ కూడా చెప్తున్నారని అన్నారు. అన్ని రకాల సమస్యలు మూసీ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం మూసీ జల కాలుష్యాన్ని నివారించి ప్రత్యమ్నయంగా గోదావరి జలాలను అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మూసీని హైదరాబాదు ప్రాంతంలో సుందరీ కరణ చేస్తే జల కాలుష్యం నివారణ కాదని మూసీ ప్రాంతంలో ఉన్న పరిశ్రమల నుండి వెలువడుతున్న కాలుష్యాన్ని, రసాయనాలను మూసిలో కలవకుండా నివారించాలని డిమాండ్ చేశారు. మూసీ నీటి శుద్ధి కోసం అన్ని ప్రాంతాలలో యంత్రాలను ఏర్పాటు చేయాలని, మూసీ ప్రాంత గ్రామాలలో ఇంటింటి సర్వే నిర్వహించి వారికి వస్తున్న జబ్బులను గుర్తించి వాటి నివారణ కోసం వారికి మందులు ఫ్రీగా అందించాలని ప్రభుత్వానికి సూచించారు. రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో మూసీ జల కాలుష్యానికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ గోదావరి జలాల కోసం ఉద్యమాలు కొనసాగిస్తామని, ఆ ఉద్యమాలలో మూసీ ప్రాంత ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో పల్లెర్ల క్రాస్ రోడ్ నుంచి ఆత్మకూర్ ఎం వరకు డబుల్ రోడ్ నిర్మించాలని, గ్రామంలో డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఈ కార్య క్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, మాజీ సర్పంచ్ వి గోపాల్ రెడ్డి, నాయిని కృష్ణ రెడ్డి, నాయిని యాదిరెడ్డి, కొమ్ము ఎల్లయ్య, లోడి గోపాల్, జమ్ముల శ్రీనివాస్ రెడ్డి, కనుకుంట్ల నర్సయ్య, సంగపాక స్వామి, యాదయ్య, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి



- హుజూర్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి

**హుజూర్ నగర్,అక్టోబర్ 08(మనం న్యూస్) :** దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అలాగే అన్ని దానాలలోకెల్ల అన్నదానం మహాదానమని హుజూర్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు.మంగళవారం పట్టణం లోని సీతారాం నగర్ 25వ వార్డులో దేవినవరాత్రి ఉత్సవాల లో ఏర్పాటు చేసిన యువశక్తి యూత్ ఆధ్వర్యంలో కనకదుర్గమ్మ సన్నిధానంలో వార్డు ఇంచార్జి సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్ లచే మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ మహాఅన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతిసంపత్ రెడ్డి,కౌన్సిలర్లు కొమ్ము శ్రీను,వీర్లపాటి గాయత్రి భాస్కర్, కారింగుల విజయ వెంకటేశ్వర్లులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి మాట్లాడుతూ యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలు పంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుందని,ప్రజలలో స్నేహ పూర్వకవాతావరణం నెలకొంటుందన్నారు.దేవి నవ రాత్రులలో ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు,అన్నదానాలునిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.ఆ దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు.సుమారు 2000 మందికి పైగా భక్తులకు మహా అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి,విజయవంతం చేసిన కమిటీ సభ్యులం దరిని అభినందించారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు సులువ నాగలక్ష్మిచంద్రశేఖర్,కమిటీ సభ్యులు కొమరబోయిన వెంకట్,కోడి వినయ్,దగ్గుల సురేష్,చిక్కు సాయికుమార్, జక్కుల నాగేంద్రబాబు, దొడ్డ శివకృష్ణ,గంగరాజు,దగ్గుబాటి రమేష్,పిల్లి శివ, మహిళా కమిటీ సభ్యులు,తదితరులు, పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి



**తిరుమలగిరి, అక్టోబర్ 08(మనం న్యూస్) :** ముఖ్యమంత్రి, మంత్రుల సహకారంతో వెనుకబడిన తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మంగళవారం మండలంలోని తొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలవగానే 13 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు వేయించాలని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గం అత్యంత వెనుకబడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వెలుగు పెల్లి లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించామని త్వరలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. అలాగే తొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూలు ఏర్పాటు చేస్తామని వీటి ఏర్పాటుతో ఈ ప్రాంతంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య కేజీ టు పీజీ వరకు అందుతుందని, ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుతో ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని చెప్పారు. ఎస్సారెస్పీ రెండవ దశ కాలువ ద్వారా నీటిని విడుదల చేశామని, తాటిపాముల తిరుమలగిరి,తొండ,నందాపురం, అనతారం,తిరుమలగిరి గ్రామాలకు దేవాదుల ప్రాజెక్టు ద్వారా చెన్నూర్ రిజర్వాయర్ కు నీటిని రప్పించి రైతులకు సాగునీరు అందిస్తామని చెప్పారు. రుద్రమదేవి చెరువును రిజర్వాయర్ ను చేసి 40 వేల ఎకరాల రైతుల భూములకు సాగు నీరు అందిస్తామని చెప్పారు. తిరుమలగిరి మున్సిపాలిటీ 10 కోట్లు మంజూరు చేశానని వాటి ద్వారా పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వై.నరేష్, జిల్లా నాయకులు సుకరి జనార్ధన్, పట్టణ శాఖశాఖ అధ్యక్షులు పేరాల వీరేష్, పిఏసి చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, ప్రియలతరాము గౌడ్, కందుకూరి లక్ష్మయ్య, జుమ్మిలాల్, తొండ మాజీ సర్పంచ్ శాతవాహనరావు, రామాంజనేయులు, సుధాకర్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా కనకదుర్గ దేవి నవరాత్రి ఉత్సవాలు

- భక్తులకు మహా చండీ దేవిగా అమ్మవారి దర్శనం




**చిట్యాల,అక్టోబర్ 08(మనం న్యూస్) :** నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మున్సిపాలిటీ పదో వార్డులో శ్రీశ్రీశ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 14 వ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి నవరాత్రులలో 9 అలంకరణలో అమ్మవారిని అలంకరించి మాల ధారణతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సోమవారం రాత్రి కనకదుర్గ సన్నిధి వద్ద భాగవతం పౌరాణిక నాట్య కళాకారులచే అల్లి రాణి – కాసర్ల కిషోర్, అర్జునుడు– కోనేటి నాంచారి, శ్రీ కృష్ణుడు– జాల రాములు, పగడ సేన – నర్సింహ, ధర్మ రాజు– కంచర్ల సత్యనారాయణ చారి, భీముడు– బోళ్లగొని అంజయ్య, ద్రౌపతి– వడ్డేపల్లి సాయిలు, మంత్రి ఐతరాజు కృష్ణయ్య, సహాయక బృందం వడ్డగాని శంకరయ్య, కమ్మరి వెంకయ్య ,పాలకురి వెంకటేశం,ఐతరాజు సైదులు, రాపోలు రామకృష్ణ పంతులు, చమకూరి రవి, సుక్క యాదయ్య నాట్య బృందం చే అల్లి రాణి చరిత్ర యక్షగానం ప్రదర్శింపబడింది ఉత్సవ కమిటీ ఉద్దేశం ముఖ్యంగా ఈరోజుల్లో కనుమరుగవుతున్న చరిత్రను యువతకు సమాజానికి తెలియాల్సిన సందర్భం ఉంది కనుక ఈ యొక్క అల్లిరాణి చరిత్ర యక్షగానం ప్రదర్శించడం జరిగింది అని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బెల్లం నవీన్ కుమార్, తీగల శివకుమార్,కంభంపాటి సతీష్,చింతపల్లి ప్రవీణ్,ఐలాపురం నరేష్, బోయ సురేష్, సిలువేరు రిశ్వంత్, నరేందర్, అమ్ములు, శ్రీకాంత్, గణేష్, అనిల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షురాలుగా జానకిరెడ్డి



**నాగార్జునసాగర్, అక్టోబర్ 08 (మనం న్యూస్) :** నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీకి చెందిన కాయితి జానకి రెడ్డి ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ జానకి రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా హైదరాబా దులో జరిగిన జరిగిన ఉద్యమకారుల ఫోరం సమావేశంలో జానకి రెడ్డి కి ఈ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ జానకి రెడ్డి తెలంగాణ రాష్ట్ర సాధ నలో నాగార్జునసాగర్ కేంద్రంగా ఎన్నో ఉద్యమాలను నిర్వ హించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన వంతు పాత్ర పోషించటం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర సాధనలో నాగార్జునసాగర్ లోని యువత, టీచర్స్ యూనియన్, జర్నలిస్టుల ఫోరం, మహిళా విభాగం తదితర రంగాల వారిని ఐక్యపరిచి నాగార్జునసాగర్ ను కేంద్రంగా చేసుకొని ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్రస్థాయిలో తెలంగాణ ఉద్యమకారినిగా పేరు పొందడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా జానకి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా నియామకానికి సహకరించిన అన్ని వర్గాల వారికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పనిచేసిన ప్రతి వ్యక్తికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ మహాలక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గమ్మ



**హుజూర్ నగర్, అక్టోబర్ 08 (మనం న్యూస్) :** పట్టణంలోని శ్రీ కనకదుర్గ దేవాలయం నందు మంగళవారం శ్రీ మహాలక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. వేకువజామున కనక దుర్గమ్మకు అభిషేకములు సహ స్రనామార్చన కుంకుమ, పూజలు లలితా సహస్రనామ పారాయణం విశేష హారతులు పురోహితులు కల్వకోలను పురుషో త్తమశర్మ, పల్గుణ శర్మ, నరగిరినాధుని వంశీ, దత్తులచే ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నరగిరినాధుని రంగభట్టాచార్యులు మాట్లాడుతూ కనకదుర్గమ్మ శ్రీ మహాలక్ష్మి స్వరూపంలో ఇరువైపులా గజరాజులు ఉండగా చతుర్భుజాలతో ఒక హస్తం అభయ ముద్రతో రెండు హస్తాలలో కమలాలతో ఒక హస్తంతో కనక ధార కురిపిస్తూ తన చల్లని చూపులతో త్రిలోకాలను కాపాడు తుందని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఉపాశిస్తే శీఘ్ర ఫలితాలు కలుగుతాయని దర్శించుకున్న వారికి ఐశ్వర్యం సౌభాగ్యం అష్టసిద్ధులు ప్రసాదిస్తుందని అన్నారు. అనంతరం శ్రీ అన్నమ య్య భజన బృందం వారు అమ్మవారి ప్రత్యేక పాటలతో భక్తు లను ఆకటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ జర్నలిస్టు యూనియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కోల నాగే శ్వరరావు, కనకదుర్గసేవా సమాజం బాచి మంచి కొండయ్య అనంతలక్ష్మి,కొట్టు రాము జ్యోతి, కొట్టు బాబు ,ధనలక్ష్మి, వేముల రవి, శివలక్ష్మి,కోతి లింగారెడ్డి,విజయలక్ష్మి,పందిరి గోపిరెడ్డి, విజయ, పొనుగుపాటి అశోక్,తంగేళ్లపల్లి పుల్లయ్య చారి, తదితరులు,పాల్గొన్నారు.

## సునీత వైన్స్‌లో చోరీ

**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 8 (మనం న్యూస్) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఎం మండలంలోని మోత్కూర్ రాయగిరి ప్రధాన రహదారిపై ఉన్న సునీత వైన్స్ లో చోరీ జరిగిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. 20వేల నగదు, 2లీటర్ల 10 మద్యం బాటిళ్లు అపహరణకు గురైనట్లు వైన్స్ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రేకుల కప్పు స్క్రూ స్ తీసి చోరీకి పాల్పడినట్లు అనుమానం వ్యక్తం అవుతుంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మనం

Follow : @Manamnews



## పోలీస్ శాఖ మెగా జాబ్ మేళా మెగా సక్సెస్

- 2,500 మంది పైగా నిరుద్యోగ యువతి యువకులు హాజరు
- 375 మందికి ఉద్యోగాలు
- 612 మందికి ఇంటర్వ్యూలకు అవకాశాలు
- ఉద్యోగం పొంది దసరా పండుగకు బహుమతిగా ఇవ్వండి
- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్




**మహబూబాబాద్, అక్టోబర్ 8(మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో థ్రెడ్జ్ ఇట్ గ్రూమింగ్ ఎక్సలెన్స్ వారి సహకారంతో మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని ఏబీ ఫంక్షన్ హాల్ నందు నిరుద్యోగ యువతకై నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతమైంది. ఈ మేళాను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ముందుగా ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకున్న యువత పెద్ద సంఖ్యలో ఈ మేళాకు తరలివచ్చారు. 45 పైగా వివిధ కంపెనీలకు చెందిన హెచ్.ఆర్లు వచ్చిన యువతకు సంబంధించి విద్యార్హతలను బట్టి ఇంటర్వ్యూలు నిర్వహించారు. అనంతరం తమ సంస్థల్లో పనిచేసేందుకు నియామక పత్రాలను అందించారు. ఈ మెగా జాబ్మేళాలో ఉద్యోగం సాధించిన యువతకు వివిధ కంపెనీలు నియామక పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ యువత తలుచుకుంటే సాధించాలేనిదంటూ లేదన్నారు.. అలాగే యువత ఖాళీగా వుండకుండా తన విద్యార్హతకు తగిన ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా, వచ్చిన ఉద్యోగంలో ప్రతిభ కనబర్చడం ద్వారా యువత అనుకున్న లక్ష్యాలను సాధించడం సులవుతుందని అన్నారు. యువతకు వచ్చిన అవకాశాలను అందిబుచ్చుకొని ముందుకు సాగిపోవాలని, ప్రపంచంలో ఎంతో మంది మేధావులు, వ్యాపారస్తులు వారికి లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని వారి అనుకున్న లక్ష్యాలను చేరుకున్నారు. ఇలాంటి వ్యక్తులను అదర్శంగా తీసుకోని యువత ముందుకు సాగిపోవాలని ఎస్పీ తెలిపారు. అనంతరం ఎస్పి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలను అందజేసారు. అందులో 25 మంది ఏజెన్సీ ప్రాంతం వారికీ ఉద్యోగాలు దక్కడం హర్షనీయం. ఈ కార్యక్రమములో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, టౌన్ డిఎస్పీ తిరుపతి రావు, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, హెచ్. ఆర్ మరియు వివిధ కంపెనీల సమన్వయ కర్త చందర్ గారి కృష్ణతో పాటు వివిధ కంపెనీ చెందిన హెచ్.ఆర్, యువత పాల్గొన్నారు..

## సుక్మా జిల్లాలో ఎన్కౌంటర్

- మావోయిస్టు మృతి

**చర్ల, అక్టోబర్ 8 (మనం న్యూస్) :** ఛత్తీస్ఘడ్ లోని సుకుమార్ జిల్లా బెజ్జి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగిన ఎన్కౌంటర్లో ఒక మావోయిస్టు మృతి చెందాడు. కుంట – కిష్టారం ఏరియా కమిటీ సభ్యులు పాములూరు అడవులలో సంచరిస్తున్నారని సమాచారంతో డిఆర్జి, బస్టర్ ఫైటర్స్,కోబ్రా, సిఆర్పిఎఫ్ దళాలు కూంబింగ్ ప్రారంభించాయి. ఈ క్రమంలో పోలీసులకు మావోయిస్టులు తారడ పడటంతో ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఎన్కౌంటర్లో ఒక మావోయిస్టు మృతదేహాన్ని భద్రత దళాలు స్వాధీనపరుచుకున్నాయి. మృతి చెందిన మావోయిస్టును గుర్తించాల్సిన ఉంది. సంఘటనా ప్రాంతం నుండి ఆయుదాలు, మందుగుండు సామగ్రిని భద్రతా దళాలు స్వాదీనం చేసుకున్నాయి.

## ఛత్తీస్ఘడ్లో మావోయిస్టుల ఘాతుకం

- ఇన్ఫార్మర్ నెపంతో ఒకరి హత్య



**చర్ల, అక్టోబర్ 8 (మనం న్యూస్) :** ఛత్తీస్ఘడ్లో మావోయిస్టులు ఘాతకానికి పాల్పడ్డారు. బీజపూర్ జిల్లా భూపాలపట్నం తాలూకా పోషడ్ పల్లి గ్రామానికి చెందిన తాటి కన్నయ్య అనే గిరిజనుడిని హత మార్చారు. సోమవారం అర్ధరాత్రి గ్రామంలోకి ప్రవేశించిన మావోయిస్టులు కన్నయ్యను కొంత దూరం తీసుకెళ్లి హత్య చేశారు. పోలీస్ ఇన్ ఫార్మర్ గా వ్యవహరిస్తున్నందునే హత్య చేసినట్లు సంఘటన ప్రాంతం వద్ద వదిలివెళ్లిన లేఖలో మావోయిస్టులు స్పష్టం చేశారు. పోలీస్ ఇన్ ఫార్మర్ గా వ్యవహరించిన వారికి ఇదే గతి పడుతుందని లేఖలో హెచ్చరించారు. భూపాల్ పట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**నేరేడుచర్ల, అక్టోబర్ 8(మనం న్యూస్) :** ఆర్థిక పరిస్థితి భారంగా మారడంతో వ్యక్తి ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన నేరేడుచర్ల పట్టణంలో చోటు చేసుకుంది. నేరేడు చర్ల ఎస్సై రవీందర్ తెలి పిన వివరాల ప్రకారం నేరేడుచర్ల పట్టణం చింత బండ ప్రాంతానికి చెందిన ఎడ్ల సైదులు( 44) సోమవారం సాయంత్రం తన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్కి చీరతో ఉరి వేసుకుని మృతి చెంది నట్లు తెలిపారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో బలవన్మరణం చెందాడని తెలిపారు. మృతుని భార్య జానమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మృతునికి ఒక కూతురు, ఒక కుమారుడు సంతానం అని తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా హాస్పిటల్కు తరలించినట్లు చెప్పారు.

# ప్రభుత్వ లక్ష్యాల మేరకు ప్రజలకు సేవలందించాలి

- వరదల సమయంలో విద్యుత్ శాఖ మెరుగైన సేవలు
- రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి పటిష్ట ప్రణాళిక
- ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు




**ఖమ్మం, అక్టోబర్ 8(మనం బ్యూరో):** రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా విద్యుత్ శాఖ ద్వారా వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలనందించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ అధికారులతో విద్యుత్ శాఖ పనితీరుపై, విద్యుత్ శాఖ సిఎండి వరుణ్ రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్లతో కలిసి సమీక్ష నిర్వహించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాబోయే కాలానికి అనుగుణంగా విద్యుత్ వినియోగం ఎంత ఉన్న అందించేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. గరిష్ట డిమాండ్ ఉన్న విద్యుత్ సరఫరా అందించామని ఆయన అన్నారు. ఇటీవల కురిసిన అతి భారీ వర్షాలు, వరదల సమయంలో అర్ధరాత్రి సైతం లెక్క చేయకుండా నీళ్లల్లో పనిచేసిన ప్రతి ఒక్క విద్యుత్ ఉద్యోగిని అభినందించారు. ఆపత్కాల సేవలు వేల కట్టలేనివని అన్నారు. 2029–2030 వరకు గ్రీన్ ఎనర్జీ 20,000 మెగా వాట్ల ఉత్పత్తి చేయడానికి ప్రణాళిక లను సిద్ధం చేస్తున్నామని అన్నారు. ట్రాన్స్ఫార్మర్ల పై లోడ్ భారం పడకుండా కావాల్సిన వాటిని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. గృహ జ్యోతికి పథకం కింద ఉమ్మడి ఖమ్మం సర్కిల్ పరిధిలో ఇప్పటి వరకు 26 లక్షల వినియోగదారులకు లబ్ది చేకూరిందని తెలిపారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నామని రైతులకు పంటతో పాటు పవర్ తో ఆదాయం వచ్చేలా వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ ప్లాంట్ లు పెడుతున్నామని అన్నారు. పైలట్ ప్రాజెక్ట్ కింద సోలార్ మోడల్ గ్రామంగా మధిర లోని సిరిపురంను ఎంపిక చేసినట్లు తెలిపారు. గ్రామంలోని ఇళ్లకు కూడా సోలార్ ప్యానల్స్ పెట్టి సోలరైజేషన్ గ్రామంగా తీర్చిద్దిద్దాలని అన్నారు. సోలార్ గ్రామాలుగా పైలట్ ప్రాజెక్ట్ క్రింద మధిర సిరిపురంతో పాటు, కొడంగల్, అచ్చంపేటల్లో కూడా సౌర విద్యుదీకరణ చేస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు పోవడానికి తలసరి ఆదాయం పెరగాలని అందుకు నాణ్యమైన కరెంట్ అందించడంలో కీలకమైన పాత్ర విద్యుత్ శాఖదని అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడానికి పోలం బాట కార్యక్రమం చేపడుతున్నారని, వంగిన పోల్లు, వదులుగా, వేలాడుతూ ఉన్న లైన్ లు ఉండకూదని, అన్నింటిని సరిచేయాలని సూచించారు. లైన్ మెన్ లకు ప్రజలతో నేరుగా సంబంధాలు ఉంటాయని, వారిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. సాంకేతిక పరంగా ఎప్పటికప్పుడు వ్యవస్థలో మార్పులు వస్తున్నాయని అందుకు అనుగుణంగా విద్యుత్ శాఖకు ప్రత్యేకంగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేసేందుకు శిక్షణ కళాశాల ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ శాఖలో పదోన్నతులు కల్పించామని, ఖాళీలను పూర్తి చేయడానికి త్వరలో నియామక ప్రకటన వెల్లడిస్తామని తెలిపారు. ఎటువంటి విద్యుత్ ఫిర్యాదులకైనా 1912 కి ఫోన్ చేయాలనీ ప్రజలను కోరారు. విద్యుత్ శాఖ ఉద్యోగస్తుల పిల్లల గురించి ఒక ఫథకాన్ని ప్రవేశ పెట్టనున్నట్లు ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు. సమీక్ష లో ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ఇటివల కురిసిన భారీ వర్షాలకు విద్యుత్ శాఖకు రూ. 30 కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. అర్ధరాత్రి సైతం లెక్క చేయకుండా నీళ్ళల్లో యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేశామని తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ల ఫెయిల్యూర్లు చాలా వరకు తగ్గించామని ఆయన అన్నారు. తండాలలో విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సిఎండి అన్నారు. ఓవర్ లోడ్ ఉన్న చోట 43% సామర్థ్యాన్ని పెంచామని తెలిపారు. కొత్త సబ్ స్టేషన్ లను నిర్మిస్తున్నామని అన్నారు. ప్రత్యమ్నాయ సరఫరా అందించడానికి 33/11 కెవి ఇంటర్లింకింగ్ లైన్ లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రతి సోమవారం విద్యుత్ ప్రజా వాణి ఏర్పాటు చేశామని తెలిపారు. బ్రేక్ డౌన్లు నెలకొన్నప్పుడు వెంటనే పున్నరుద్ధరించడానికి రియల్ టైం డాటా అక్విజిషన్ ద్వారా సమాచారం వెంటనే సంబంధిత అధికారికి వెళ్తుందని, వెంటనే పున్నరుద్ధరణ చర్యలు చేపడతారని అన్నారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదల్లో ఆత్యంత ధైర్య సాహసాలతో విద్యుత్ సరఫరా అందించిన విద్యుత్ సిబ్బందిని అభినందించారు. విద్యుత్ వినియోగం అనుగుణంగా ట్రాన్స్ఫార్మల సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. పంట పొలాల్లో వంగి పోయి ఉన్న విద్యుత్ స్థంబాలను మార్చాలని అన్నారు. ఎప్పుడు ఫోన్ చేసిన క్రింది స్థాయి సిబ్బంది స్పందించాలని ఈ సందర్భాంగా కలెక్టర్ సూచించారు. లైన్ మెన్ల పని తీరుపై దృష్టి సారించాలని ఆయన తెలిపారు. అనంతరం సిఎండి, భారీ వర్షాలకు అర్ధరాతి సైతం లెక్కచేయకుండా మెరుగైన సేవలు అందించిన అధికారులకు మెమెంటో, ప్రశంసా పత్రాలను అందచేశారు.ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు జారె ఆదినారాయణ, మాలోతు రాందాస్ నాయక్, ఇంఛార్జ్ డైరెక్టర్(హెచ్ఆర్డి) బి. అశోక్ కుమార్, ఇంఛార్జ్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) టి. సదర్ లాల్, ఇంఛార్జ్ డైరెక్టర్ (ఫైనాన్స్) వి. తిరుపతి రెడ్డి, ఇంఛార్జ్ డైరెక్టర్ ఆపరేషన్ టి.మధుసూదన్, సీజియంలు కె.రాజుచౌహాన్, కె. కిషన్, కె.ఎన్. గుట్ట, బికం సింగ్, సర్కిళ్ల ఎస్ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

## కుల వృత్తులను ప్రోత్సహించేందుకు చేప పిల్లలు విడుదల

- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- జలాశయం పూర్తి సామర్థ్యం మేరకు చేప పిల్లలు, రొయ్యలను విడుదల చేస్తాం
- పాలేరు జలాశయంలో ఉచితంగా చేప పిల్లలను విడుదల చేసిన మంత్రి



**కూసుమంచి, అక్టోబర్ 8(మనం న్యూస్):** ఇందిరమ్మ రాజ్యంలో కులవృత్తులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా చేప పిల్లలను అనేక చెరువులలో, కుంటలలో విడుదల చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలో పర్యటించి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ తో కలిసి పాలేరు జలాశయంలో చేప పిల్లలను విడుదల చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాలేరు రిజర్వాయర్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అనేక చెరువులు, కుంటల, నీటి వనరులలో కుల వృత్తులను ప్రోత్సహించేందుకు ఇందిరమ్మ రాజ్యంలో ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలు విడుదల చేస్తున్నామని అన్నారు. జలాశయం సామర్థ్యం మేర మరో 5 లక్షల చేప పిల్లలు, రొయ్య పిల్లలు విడుదల చేయాలంటూ స్థానిక మత్స్యకారులు కోరారని, వారి విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలిస్తూ పూర్తి సామర్థ్యం మేర జలాశయంలో చేప పిల్లలు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో వచ్చిన వరదల్లో మత్స్యకారులు వినియోగించే వలలు, తెప్పలు కొట్టుకొని పోయాయని, నష్టపోయిన వారికి త్వరలోనే ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. వరదల కారణంగా దెబ్బతిన్న ఇండ్లకు కొంత పరిహారం అందించామని, నదీ ప్రవాహం సమీపంలో ఉన్న ప్రజలు మరోచోట ఇల్లు కట్టుకుంటామని కోరారని, అందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ పాలేరు రిజర్వాయర్ 1700 హెక్టార్ల విస్తీర్ణంలో ఉందని, దీనిలో 7 లక్షల చేప పిల్లల విడుదల చేశామని అన్నారు. జలాశయంలో మరో 6 లక్షల చేప పిల్లలు విడుదల చేయాలని మంత్రి సంబంధిత అధికారులకు సూచించారని, చేప పిల్లలతో పాటు రొయ్యలు కూడా విడుదల చేస్తున్నామని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి.శ్రీజ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జిలను స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. రివాల్వింగ్ ఫండ్ అంశం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ గణేష్, మత్స్య శాఖ ఉప సంచాలకులు ఆర్. లక్ష్మీ నారాయణ, ఇన్చార్జి జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, మత్స్య సంఘం ప్రతినిధులు, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.

### 40 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

కూసుమంచి మండల కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి/షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాటాడుతూ పేద ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలను ఇందిరమ్మ రాజ్యంలో మరింత మెరుగ్గా అమలు చేస్తున్నామని అన్నారు. కూసుమంచి మండలంలో 40 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి/ షాదీముబారక్ పథకం కింద ఒక్కో జంటకు లక్షా 116 రూపాయల చొప్పున మొత్తం 40 లక్షల 4 వేల 640 రూపాయలను పారదర్శకంగా అందజేశామని మంత్రి తెలిపారు. అదే విధంగా ఆపదలో ఉన్న 84 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మొత్తం 26 లక్షల 58 వేల 500 రూపాయల చెక్కులను పంపిణీ చేశామని, అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ జి. గణేష్, కూసుమంచి మండల తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కార్డు ద్వారా అర్హులకు సంక్షేమ పథకాలు



- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- జల్లేపల్లి గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 8(మనం న్యూస్):** కుటుంబ కార్డు ద్వారా అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి తిరుమలాయపాలెం మండలంలో పర్యటించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి జల్లేపల్లి గ్రామంలో ఎం.జి.ఎన్.ఆర్.జి.ఎస్. నిధులు రూ.20 లక్షల అంచనాతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అక్టోబర్ నెలాఖరు నాటికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద కుటుంబ కార్డు అందించేందుకు సర్వే జరుగుతుందని అన్నారు. కుటుంబ కార్డు ద్వారా రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ, పెన్షన్, రుణమాఫీ మొదలగు అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. గ్రామంలో అవసరమైన సిసి రోడ్లను చేపట్టి సంవత్సరం లోపు పూర్తి చేస్తామన్నారు. రూ. 2 లక్షల వరకు రుణాలు ఉన్న కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని, వారు భయపడాల్సిన అవసరం లేదని, త్వరలోనే అర్హులందరికీ రుణమాఫీ సొమ్ము జమ చేస్తామని అన్నారు. అనంతరం తిరుమలాయపాలెం ఎంపీడీఓ కార్యాలయంలో 35 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను, 48 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మొత్తం 17 లక్షల 28 వేల రూపాయల చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం ఆర్డీఓ గణేష్, తిరుమలాయపాలెం మండల తహశీల్దార్ రామకృష్ణ, ఎంపీడీఓ సిలార్ సాహెబు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలను రక్షించుకుందాం గోడ పత్రికల ఆవిష్కరణ

**మహబూబాబాద్, అక్టోబర్ 8(మనం న్యూస్):** సిడబ్ల్యుసి చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 'ఆడ పిల్లలను బతికించుకుందాం' గోడపత్రికలను ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో బతుకమ్మలను ఏ విధంగా అయితే మనము బతికించుకుంటున్నామో అదేవిధంగా ఆడపిల్లలను కూడా రక్షించుకోవాలని సూచించారు. ఆడపిల్లలపై జరిగే అత్యాచారాలను నిర్మూలించాలని, భ్రూణ హత్యలద్వారా ఆడపిల్లలను చంపకుండా చూడాలని, ఆడపిల్లల నిష్పత్తిని పెంచాలని సమాజంలో ఆడపిల్లలకు గౌరవాన్ని అందించాలని అన్నారు. వారిని అన్ని రంగాలలో ఎదిగే విధంగా మనం తోడ్పాటున అందించాలని కోరారు. డాక్టర్ నాగవాణి మాట్లాడుతూ ఆడపిల్లలను పుట్టనిద్దాం బతకనిద్దాం చదవనిద్దాం వారికి చక్కటి భవిష్యత్తును ఇద్దాం రేపటి సమాజానికి తల్లిని చెల్లిని స్నేహితురాలని అందిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో సి



డబ్ల్యూ సి మెంబర్స్ డాక్టర్ డేవిడ్ డాక్టర్ అశోక్ పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో మహా అన్న ప్రసాదం పంపిణీ

- బారులు తీరిన భక్తులు



**నేరేడుచర్ల, అక్టోబర్ 08(మనం న్యూస్) :** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నేరేడుచర్ల పట్టణంలోని నరసయ్య గూడెం, ఆటోనగర్లలో నెలకొల్పిన అమ్మవారి ఉత్సవ మూర్తుల పీఠాల వద్ద నిర్వాహకులు మహా అన్న ప్రసాద పంపిణీ చేశారు. దుర్గాదేవి మహాలక్ష్మి అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చారు. అన్నప్రసాదాన్ని స్వీకరించేందుకు భక్తులు బారులు తీరారు. అన్నప్రసాదాన్ని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ అలక సరిత, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొణతం చిన వెంకటరెడ్డిలు లాంఛనంగా ప్రారంభించారు. అంతకుముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, లలితా భరత్, కొమ్మరాజు నరేష్, కొణతం సత్యనారాయణరెడ్డి, జయ బాబు, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్ , గణేష్ రెడ్డి, అంజయ్య, శ్యామ సుందర్ రెడ్డి, దుర్గారావు, రాగిరెడ్డి గోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 08 (మనం న్యూస్) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(యం) మండలం ఉప్పలపహడ్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన లింగాల శ్రీనివాస్ గౌడ్ ఇటీవల ఆనారోగ్య కారణంగా మరణించాడు. వారి కుటుంబానికి కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ.5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ సర్పంచ్ గుమ్మడవెల్లి మల్లయ్య వారి కుటుంబానికి మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రాములు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్, వరకంతం సుదర్శన్ రెడ్డి, ఎండి మహిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ షెడ్డుపై చర్యలు ఉన్నట్టా...? లేనట్టా...?

- ఆరంభ దశలో ఫిర్యాదులు అందినా స్పందించని అధికారులు
- అధికారులే ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వైనం
- అక్రమ నిర్మాణానికి సహకరిస్తున్న ఉప కమిషనర్..?





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 08(మనం న్యూస్) :** కుత్బుల్లాపూర్ సర్కిల్ – 25 కార్యాలయం అక్రమ నిర్మాణాలను అడ్డాగా మారింది. ఎంతలా అంటే,ఫిర్యాదులు అందిన చర్యలు తీసుకోవడం కంటే అక్రమ ధనార్జనకు మొగ్గు చుపుతున్నట్లు అధికారుల తీరు చూస్తే ఇట్టే అర్థం అవుతోందని స్థానికులు చర్చించుకుంటున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల డివిజన్ పరిధిలో... ప్రధాన జాతీయ రహదారిలో జీడిమెట్ల విలేజ్ సిగ్నల్ వద్ద బజాజ్ మోటార్స్ ను ఆనుకొని అక్రమంగా ఏలాంటి అనుమతులు లేకుండా షెడ్డు నిర్మాణం జరుగుతున్న అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఈ తతంగం అంతా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందని అందుకే సదరు షెడ్డుపై అధికారులు చర్యలు తీసుకోవడానికి మీన మేషాలు లెక్కిస్తున్నారు అని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ షెడ్డు ఆరంభ దశలోనే ఫిర్యాదు.జీడిమెట్ల విలేజ్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణం జరుగుతున్నటువంటి షెడ్డుపై ఆరంభ దశలోనే ఉన్నప్పుడే అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయింది. సదరు అక్రమ నిర్మాణం పై గత నెలలో ప్రజావాణిలో కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నరసింహకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన అక్రమ షెడ్డు నిర్మాణ పనులు పూర్తికావోస్తున్న ఇంతవరకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అక్రమ నిర్మాణదారుల మోచేతినీళ్లకు అధికారులు లాలూచీ పడి పరోక్షంగా అక్రమంగా నిర్మాణం జరుగుతున్నటువంటి షెడ్డు కి సహకరిస్తున్నారని ఆరోపణలు అధికారులపై బలంగా వినిపిస్తున్నాయి. ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం పట్ల ఉపయోగాలు ఏంటి...? ప్రజల సమస్యలు నేరుగా అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యల పరిష్కారానికి వెంటనే అధికారులు కృషిచేసి పరిష్కరిస్తారనే మంచి ఉద్దేశంతో ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం ఉన్నతాధికారి ఉప కమిషనర్ నరసింహ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ప్రజావాణిలో సైతం సమస్యలు పరిష్కారం కావడంలేదని స్థానికులు నరసింహ తీరుతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉప కమిషనర్ తీరుపై వస్తున్న ఆరోపణలకు తగ్గట్టుగానే జీడిమెట్ల పరిధిలోనే కాకుండా సర్కిల్ పరిధిలో అనేకచోట్ల అక్రమ నిర్మాణాలు షెడ్లు విచ్చలవిడిగా నిర్మాణం జరుగుతున్న చర్యలు తీసుకోకపోవడంతో సదరు అధికారిపై పలు అనుమానాలకు తావిస్తోంది. జీడిమెట లోని షెడ్డుకి ఉన్న అనుమతులు ఏంటి..? జీడిమెట్ల డివిజన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణం జరుగుతున్నటువంటి షెడ్డు కి ఎలాంటి అనుమతులు లేవని తెలిసిన పట్టణ ప్రణాళిక విభాగం ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థంకాని విషయం. ఇప్పటికైనా ఉప కమిషనర్ నరసింహ తీరుపై వస్తున్న ఆరోపణలపై స్పందించి సదరు అక్రమ షెడ్డుపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి..?

## సీఐ గన్‌మెన్ ఔదార్యం



**చిట్యాల, అక్టోబర్ 8(మనం న్యూస్) :** మండల కేంద్రానికి చెందిన బుర్ర మహేష్ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా స్థానిక సీఐ గన్మెన్ గా విధులు నిర్వహిస్తున్న పులి అశోక్ గౌడ్ నిరుపేద అయిన మృతుడి కుటుంబ సభ్యులకు మానవతా దృక్పథం తో 50 కేజీల బియ్యాన్ని అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు.

## చైతన్యపురి సిఐగా వెంకటేశ్వరరావు



**రంగారెడ్డి, అక్టోబర్ 08(మనం న్యూస్) :** చైతన్యపురి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వెంక టేశ్వరరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. చైతన్యపురి ఇన్స్పెక్టర్‌గా చేసిన వెంకటేశ్వర్లు బదిలీపై కుషాయి గూడ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్‌గా వెళ్ళాడు. రాచకొండ కమిష నరేట్ పోలీస్ కంట్రోల్ రూమ్‌లో విదులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర రావు బదిలీలో భాగంగా చైతన్యపురి ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు.

## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



**రంగారెడ్డి,అక్టోబర్ 08(మనం న్యూస్) :** మహేశ్వరం నియోజక వర్గం ఆర్కే పురం డివిజన్ లో అల్కాపురి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ యువజన రాష్ట్ర నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో శ్రీశైలం,ఆకాష్,శ్రీకాంత్,సాయి,అనిల్,ప్రశాంత్,శ్రీధర్,కృష్ణ పాల్గొన్నారు.

## సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ అప్పజెప్పిన పోలీసులు

**చిట్యాల,అక్టోబర్ 08(మనం న్యూస్) :** చిట్యాల మండలం రాంనగర్ కి చెందిన శనిగరపు మొగిలి తను తన పని నిమిత్తం తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్ళు మార్గంలో తన మొబైల్ ఫోను పోగొట్టుకోగా అదే రోజు చిట్యాల పిఎస్ లో దరఖాస్తు ఇవ్వగా చిట్యాల పోలీసు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి మొబైల్ హైదరాబాదులో ఉందని గుర్తించి అక్కడి నుంచి తీసుకువచ్చి బాధితునికి ఇవ్వడం జరిగినది అట్టి మొబైల్ ను గుర్తించడంలో భాగస్వాలేనా కానిస్టేబుల్ లాల్ సింగ్ ని ఉమెన్ కానిస్టేబుల్ కోమల మమతలను చిట్యాల ఎస్ఐ శ్రవణ్ కుమార్ ,రెండో ఎస్సై ఎండి శాఖన్ ట్రైనింగ్ ఎస్సైలు అభినందించారు.

# మానవత్వంతో చేరదీస్తే మోసం చేయడం సరైంది కాదు



**మల్హర్, అక్టోబర్ 08(మనం న్యూస్) :** మానవత్వంతో చేరదీసి సహాయం చేస్తే మోసం చేయడం సరైనది కాదని, అలాంటి వారికి అండగా ఉండే వారు ఒకటి రెండు సార్లు ఆలోచన చేసి వాస్తవాలు తెలుసుకొని ముందుకు పోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేణిగుంట్ల కొమరయ్య,జిల్లా ఉపాధ్యక్షులు అంబాల రాజు అన్నారు. భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలో ని రుద్రారం గ్రామంలో స్థల వివాదంపై స్పందించిన ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుద్రారం గ్రామంలో చిన్న పెల్లి రాజేశ్వరి , రమాదేవి కుటుంబం గత కొన్ని సంవత్సరాలుగా జీవనం కొనసాగిస్తున్నారు. వారికి ఉండడానికి ఇల్లు కూడా ఉన్నది రోడ్డు పక్కనే ఖాళీగా ఉన్న రామినేని నారాయణరావు స్థలంలో చిన్న కూరగాయలు,గాజుల కొట్టు పెట్టుకుంటామని ప్రాధేయపడగా మానవత్వంతో అవకాశం కల్పిస్తే ఇట్టి స్థలం మాదేనని దౌర్జన్యం చేయడం సరైనది కాదు అని అదే విధంగా గ్రామంలోని కొంతమంది పేదలు కూడా అదే స్థలంలో జీవనోపాధి కోసం చిన్న చిన్న దుకాణాలు పెట్టుకుని బ్రతుకుతున్నారు అని నేడు ఆ భూమి యజమానులు కాళీ చేయమనగానే మిగతా వారంతా ఖాళీ చేశారు కానీ పూసబెర్ల సాంబయ్య కుటుంబం మాత్రం ఖాళీ చేయడం లేదు అని ఇట్టి భూమి యజమానికి గిట్టని వారు కొంతమంది సాంబయ్య కుటుంబానికి అండగా ఉండి సమస్యను సృష్టించాలని చూడడం సరైనది కాదని మానవత్వంతో చేరదీస్తే స్థలాన్ని కబ్జా చేసే ప్రయత్నం మంచిది కాదని వారికి అండగా ఉండే వారు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకొని ముందుకు సాగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# ఎక్సైజ్ అధికారుల కళ్ళు మూసుకున్నాయా?

- బీజేపీ మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్

**మహా ముత్తారం,అక్టోబర్ 08(మనం న్యూస్) :** మండలం లో మారుమూల గ్రామలలో మద్యం ఎరులై పారుతుంటే, గ్రామాలలో బెల్ట్ షాపులు 10 కి పైగా ఉన్నా అధికారులకు కళ్ళు కనిపించడం లేదా?? వైన్ షాప్ యాజమాన్యం వారే బహిరంగంగా బెల్ట్ షాప్ వాళ్ళకి విచ్చలవిడిగా ఎం ఆర్ పి ధరకు 20 రూపాయలు ఎక్కువగా తీసుకొని లక్షల రూపాయల మద్యం విక్రాయిస్తున్నా ఎక్సైజ్ అధికారులు నిద్రపోతున్నారా... ?అడవిలో కొంతమంది గుడుంబా పెట్టిన వారిని వెంటపడి, రెక్కి నిర్వహించి మరి వారిని చేదిస్తున్న ఎక్సైజ్ అధికారులు, గ్రామాలలో ప్రధాన రహదారుల మీద ఉన్న బెల్ట్ షాపు లు కనిపించడం లేదా వీరికి?అస్సలు ఎక్సైజ్ అధికారులు ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారా?? లేక వైన్స్ యాజమాన్యం తో సిండికేట్ అయి బెల్ట్ షాపులు పై చర్యలు అనే ప్రక్రియను పూర్తిగా మర్చిపోయారా??? ఎక్సైజ్ అధికారులకు ఫోన్ ద్వారా వైన్స్ నుండి ఆటోలా ద్వారా, బైక్ ల ద్వారా నేరుగా విక్రాయిస్తున్నారు అని సమాచారం ఇచ్చి 24 గంటలు అయినా ఇప్పటి వరకు స్పందించకపోవడం దేనికి సంకేతం???అని మహాముత్తారం బీజే పీ మండల అధ్య క్షులు మేడిపల్లి పూర్ణచందర్ అన్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు కళ్ళు తెరిచి బెల్ట్ షాపులను నడిపిస్తున్న వైన్స్ షాప్ పై మరియు బెల్ట్ షాప్ ల పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేని యెడల కలెక్టర్ గారికి ఎక్సైజ్ అధికా రుల మీద ఫిర్యా దు చేస్తానని హెచ్చరించారు.



# బుగులోని జాతరకు భారీ ఏర్పాట్లు



- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు


**రేగొండ,అక్టోబర్ 08(మనం న్యూస్) :** వచ్చే నెల 14వ తేదీ నుండి బుగులోని వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని, జాతరకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అందులో భాగంగా జాతరకు వచ్చే నాలుగు వైపులా రూ.541.75 లక్షలతో కొత్తగా బీటీ రోడ్లు వేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ తెలిపారు.మంగళవారం కొత్తపల్లిగోరి మండలం జగ్గయ్యపేట, రేగొండ మండలం తిరుమలగిరి, పాండవులగుట్ట, నారాయణపూర్ ఎస్సీ కాలనీ ల్లో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం జగ్గయ్యపేటలో ఏర్పాటు చేసిన వేదికపై ఎమ్మెల్యే మాట్లాడుతూ బుగులోని జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.రూ.541.75 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్లు రూ.115 లక్షలతో జగ్గయ్యపేట నుండి బుగులోని జాతర. రూ.136 లక్షలతో తిరుమలగిరి నుండి బుగులోని జాతర. రూ.205 లక్షలతో నారాయణపూర్ ఎస్సీ కాలనీ నుండి పాండవుల గుట్ట మీదుగా బుగులోని జాతర వరకు రూ.85 లక్షలతో పీడబ్ల్యూ రోడ్డు రావులపల్లి నుండి పాండవుల గుట్టఅదేవిధంగా, బుగులోని గుట్టపైకి వెళ్ళే మెట్ల పునరుద్ధరణ పనులకు రూ.2 లక్షలతో త్వరలోనే పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# లలితాపరమేశ్వరీ రూపంలో అమ్మవారు

**మహాదేవపూర్,అక్టోబర్ 08(మనం న్యూస్) :** మండల కేంద్రంలో తస్సార్ కాలనిలో శ్రీ గర్భగౌరీ దేవీ ఆలయంలో అమ్మవారు మంగళవారం శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది,గర్భ గౌరీ సంస్థన్ సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గా దేవీ శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు.గర్భ గౌరీ ఆలయంలో అమ్మవారికి ఆలయ చేర్మెన్, ఆలయ పూజారి మాడుగుల చంద్రశేఖర శర్మ ప్రత్యేక పూజలు జరిపారు.అనంతరం కన్నయ్య కుటుంబ సభ్యులు అన్నప్రసాదన కార్యక్రమం నిర్వహించారు. 9 బుధవారం రోజు న ఉదయం 7గంటలకు సరస్వతీ హోమం,సాయంత్రం 5గంటలకు కుంకుమ పూజలు నిర్వహిస్తున్నట్లు చంద్రశేఖర శర్మ తెలిపారు. బుధవారం అమ్మవారు సరస్వతీ అలంకరణలో భక్తులకు దర్శనమిస్తుందని అమ్మవారి ఒక గ్రాము బంగారం బహుకరించడానికి లక్కీ డీప్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. విరాళంగా 316 రూపాయలు సేకరించడానికి టోకెన్లు సిద్ధంగా ఉన్నాయని మహాదేవపూర్, పలిమేల, కాటారం, మహాముత్తారం, మల్హర్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చంద్రశేఖర శర్మ తెలిపారు. అమ్మవారి నిమజ్జనానికి గ్రామ ప్రజలు భక్తులు సహకరించాలని ఆయన కోరారు.



## స్కేటింగ్‌తో విద్యార్థుల్లో ఏకాగ్రత పెరుగుతుంది



**రంగారెడ్డి అక్టోబర్ 8 (మనం న్యూస్):** అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తయారు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక స్పోర్ట్స్ హబ్ ను ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ వెరిటేక్స్ డిస్ట్రిక్ వెంచర్ లో 11వ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్కేటింగ్ కాంపిటేషన్స్ ను దేప భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కేటింగ్ కు ప్రపంచ స్థాయి గుర్తింపు ఉన్నా.గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. క్రీడా ప్రమాణాలను యువతలో పెంపొందించి రాబోయే రోజుల్లో మెరికలాంటి క్రీడాకారులను తయారు చేసే బాధ్యత నేటి తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కందుకూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహాచారి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నరేష్ గౌడ్ సహా స్కేటింగ్ కోచ్ లు యాదయ్య, శ్రీశైలం, శ్రీనివాస్,సత్యం క్రీడాకారులు పాల్గొన్నారు.

## పోలీసుల వాహన తనిఖీలు



**రేగొండ,అక్టోబర్ 08(మనం న్యూస్) :** మండలంలోని భూపాలపల్లి పరకాల ప్రధాన రహదారి పై స్థానిక పిహెచ్సి వద్ద ఎస్ఐ ఈశ్వరయ్య వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారు లు తప్పనిసరిగా హెల్మెట్ కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. వాహనదారులకు పలు సూచనలు చేశారు. వాహన చోదకులు ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ వాహనానికి సంబంధించిన పత్రాలు వెంట ఉంచుకోవాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి అపరాధ రుసుము విధించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి సురక్షితంగా వారి గమ్య స్థానాలకు చేరుకోవాలని తెలిపారు. వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని వాహనదారులకు తెలిపారు. ఎస్ఐ తో పాటు కానిస్టేబుల్స్ , ఏ ఎస్ఐ రవీందర్ రెడ్డి , శ్రీధర్, కిరణ్ సింగ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ ఏర్పాట్ల పరిశీలన




**మహాదేవపూర్,అక్టోబర్ 08(మనం న్యూస్) :** మహాదేవపూర్ లోని ఎర్ర చెరువు వద్ద సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను డి ఎల్ పి ఓ మండల స్పెషల్ అధికారి ఎం వీరభద్రయ్య, పరిశీలించారు,ఎర్రి చెరువు ప్రాంగణం వద్ద మహిళలు బతుకమ్మ ఆదుకోవడం కోసం ఆప్రాంతంలో చదును చేసి విద్యుత్ దీపాలు తో పాటు సానిటషన్ పనులు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎస్సై కే పవన్ కుమార్, గ్రామ కార్యదర్శి కల్పన ఉన్నారు, అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన గ్రామ సభలో పాల్గొన్నారు, బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా గ్రామంలో ని విద్యుత్ దీపాలు ఏర్పాట్లు వాడలల్లో సానిటషన్ ఎప్పటికప్పుడు నిర్వహించాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించారు, గ్రామ పంచాయతీ సిబ్బందికి బతుకమ్మ పండుగ సందర్భంగా వారికి చీరెలు డ్రెస్ లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి కల్పన అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన పాండురంగారావు



**కోదాడ, అక్టోబర్ 08(మనం న్యూస్) :** మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండు రంగారావు మిత్రమండలి ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తవరపు పాండురంగారావు మాట్లాడుతూ కోదాడలోనే అతిపెద్ద గ్రామ పంచాయితీ అయిన కాపుగల్లులో పశువైద్యాధికారి లేకపోవడంతో గ్రామ రైతులు ఇబ్బందులు పడుతున్నారని, దీనితో తాను మిత్ర మండలితో కలిసి ఉచితవైద్య శిభిరం ఏర్పాటు చేసి, వైద్యలతో అవసరమైన మందులు పంపిణి చేస్తున్నామని అన్నారు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు అని, గ్రామంలో వ్యవసాయం, పశుసంపద ఉంటేనే రైతులు ఆర్థికంగా మంచి స్థితిలో ఉంటారని, వారికి అండగా ఉండాలని ద్యేయంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.ఈ పశువైద్య శిభిరంలో పాల్గొన్న పశు వైద్యాధికారులు రైతులకు సరైన సూచనలు,మందులు ఉచితంగా ఇవ్వటం జరిగిందని, రైతులు కూడా ఎంతో సంతోషంలో ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తొండపు సతీష్, జిల్లా పశు వైద్యాధికారి శ్రీనివాస్,అసిస్టెంట్ డైరెక్టర్ పెంటయ్య, రామారావు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



**అడవిదేవులపల్లి, అక్టోబర్ 08(మనం న్యూస్) :** ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అనువైన స్థలాలు గుర్తించాలని ఎంఎస్ఓ దస్రు నాయక్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం నాడు మండల కేంద్రం లోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వానాకాలం సీజన్ ధాన్యం కొనుగోలుకు సన్నాహక సమావేశంను ఆయన ఎంపిడివో (ఇంచార్జి) ఎండీ . మొహాసిన్ బిన్ అహ్మద్ కలిసి నిర్వహించినారు. అనంతరం మండల పరిధిలోని ఉల్చాయ పాలెం, మొలకచర్ల గ్రామ పంచాయతీలలోనివరి సన్నరకం మరియు దొడ్డు రకాలకు వేరువేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయుటకు కొనుగోలు కేంద్రాలకు సంబందించిన స్థలాలను ఎంఎస్ఓ దస్రు నాయక్, ఇంచార్జి ఎంపీడీఓ మోసిన్బిన్ అహ్మద్ తో కలసి పరిశీలించినారు. ముందస్తు తీసుకోవాల్సిన చర్యలకై ఆయన అధికారులకు తగు సూచనలు చేసినారు .తదితానతారం మండల కేంద్రంలోని పీహెచ్ సెంటర్ను సందర్శించి ఓపీ రిజిస్టర్ పరిశీలించినారు.వైద్య నిమిత్తం వచ్చిన వారితో వైద్యం అందించే విధానం అడిగి తెలుసుకొన్నారు.ఈ కార్యక్రమము లో ఏపీఎం ఎం .శేషయ్య , సీసీ, విఓ ఏ లు, తదితరులు హాజరైనారు.

## కాంగ్రెస్ గ్యారెంటీలను ప్రజలు నమ్మలేదు

- హర్యానాలో అందుకే తిరస్కరించారు
- ఎక్స్ వేదికగా కేటీఆర్, హరీష్ స్పందన

**హైదరాబాద్, అక్టోబర్ 8 (మనం న్యూస్):** కాంగ్రెస్ అమలు కాని వాగ్దానాలను ప్రజలు గమనించారని అందుకే హర్యానాలో ఓడించారని బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావు అన్నారు. హరియాణా, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఎన్నికల ఫలితాల తర్వాత కొన్ని అంశాలు స్పష్టంగా తెలిశాయన్నారు. 2029లో బీజేపీ, కాంగ్రెస్ మ్యాజిక్ ఫిగర్‌కు దూరంగా ఉంటాయని.. తదుపరి కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో ప్రాంతీయ పార్టీలే కీలకమవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. దశాబ్దం, అంతకంటే ఎక్కువ కాలమే ఈ పరిస్థితి కొనసాగొచ్చు అంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. గ్యారంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది. కాంగ్రెస్ గ్యారంటీలు అబద్ధమని హరియాణా ప్రజలు విశ్వసించారని కేటీఆర్ పేర్కొన్నారు. హర్యానా ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. కాంగ్రెస్ గ్యారెంటీల గారడీని హర్యానా ప్రజలు విశ్వసించలేదని ఫలితాలు తేల్చిచెబుతున్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ చేసిన మోసాన్ని హర్యానా ప్రజలు నిశితంగా గమనించారు. ఆ ప్రభావం ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనబడిందని హరీశ్‌రావు తెలిపారు. ఈ ఫలితాలు చూసిన తర్వాత అయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ప్రతీకార రాజకీయాలు, దృష్టి మళ్లింపు రాజకీయాలు మానుకొని, ఆరు గ్యారెంటీలను, 420 హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కశ్మీర్‌లో బీజేపీని విశ్వసించలేదు.. హర్యానాలో కాంగ్రెస్‌ను విశ్వసించలేదు. రెండు జాతీయ పార్టీల పట్ల ప్రజల్లో విముఖత ఉన్నదనేది సుస్పష్టం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## మూసీ సుందరీకరణపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

- అబద్ధాలు చెప్పడం మాని నిజాలు చెప్పండి
- చర్చకు వస్తారా అంటూ భట్టికి జగదీశ్ రెడ్డి సవాల్

**హైదరాబాద్, అక్టోబర్ 8 (మనం న్యూస్):** మూసీ సుందరీకరణకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర ఉన్న ప్రణాళిక ఏంటో చెప్పాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. మూసీ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రిది ఒక మాట అయితే.. మంత్రివర్గానిది మరో మాటగా ఉందని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. మూసీని ఏం చేయదలుచుకున్నారో ఇప్పటి వరకు చెప్పలేదు. లక్షా 50 వేల కోట్లు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారు. నిన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎవడు చెప్పాడు అంటుండు. ఎవడు చెప్పాలో వాడే చెప్పిండు.. రేవంత్ రెడ్డి చెప్పింది కూడా మంత్రులు మీకు తెల్వట్లేదు. చెరువుల విషయంలో భట్టి విక్రమార్క చర్చకు సిద్ధమా..అని ప్రశ్నించారు. గూగుల్ మ్యాప్స్ మొదలైనప్పటి నుంచి చెరువుల పరిస్థితి ఏమిటో చూద్దాం. భట్టి విక్రమార్క ప్రకటించిన జాబితా ప్రకారం అక్రమ నిర్మాణాలు కూల్చే దమ్ముందా..? కూల్చివేతలతో ఇప్పటికే రూ. వెయ్యి కోట్లకు పైగా ప్రజల ఆస్తులకు నష్టం కలిగింది. రూ. వందల కోట్లు కొల్లగొట్టి కడుపులు నింపుకోవాలనేది ఆలోచన. హుస్సేన్ సాగర్, మూసీ పాపాలకు కాంగ్రెస్ కారణం కాదా..? అని జగదీశ్ రెడ్డి కడిగిపారేశారు. మేము కట్టిన ప్రాజెక్టులతో నీళ్లివ్వడం చేత కావట్లే.. కరెంట్ ఇవ్వడం చేత కావట్లే, మంచి నీళ్లు ఇవ్వడం చేత కావట్లే. కానీ లక్షా 50 వేల కోట్ల రూపాయలతో మూసీ సుందరీకరణ చేస్తాడంట అని జగదీశ్ రెడ్డి విమర్శించారు. మూసీ ప్రక్షాళన కోసం నివాసిత ప్రజలను నిర్వాసితులుగా మార్చడం సరికాదని జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో చేపట్టిన అక్రమ కట్టడాలను మేం చూపిస్తాం కూల్చుతారా..? మూసీపై చర్చకు సిద్ధమా.. అని భట్టి విక్రమార్కకు జగదీశ్ రెడ్డి సవాల్ చేశారు.

## హెచ్‌సీఏలో రూ.3.8 కోట్ల మేర అక్రమాలు

- ముగిసిన అజహరుద్దీన్ ఇడి విచారణ

**హైదరాబాద్, అక్టోబర్ 8 (మనం న్యూస్):** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ మాజీ ఎంపీ మహమ్మద్ అజహరుద్దీన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ ముగిసింది. దాదాపు 10గంటల పాటు ఆయన్ను ఈడీ అధికారులు విచారించారు. హెచ్‌సీఏలో రూ.3.8 కోట్ల మేర అక్రమాలపై ఆయన్ను ప్రశ్నించినట్లు సమాచారం. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'హెచ్‌సీఏ కేసులో ఈడీ విచారణకు పిలిచింది. ఈడీ అధికారులకు సహకరించాను. నాపై పెట్టిన కేసులన్నీ అక్రమ కేసులే. కుట్రపూరితంగా నాపైఅక్రమ కేసులు పెట్టారని తెలిపారు.హెచ్‌సీఏలో జరిగిన ఆర్థిక అవకతవకల వ్యవహారంలో ఇటీవల ఈడీ ఆయనకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియానికి సంబంధించి జనరేటర్లు, అగ్నిమాపక వాహనాలు, ఇతర సామగ్రి కొనుగోళ్లకు సంబంధించి అవకతవకలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో అజహర్‌కు ఈడీ నోటీసులు ఇచ్చి విచారణకు రావాలని ఆదేశించగా.. మంగళవారం హైదరాబాద్‌లోని ఆ సంస్థ కార్యాలయానికి వెళ్లారు.

## రక్తదాన శిబిరం ఏర్పాటు

**నాగార్జున సాగర్, అక్టోబర్ 08 (మనం న్యూస్):** నాగార్జున సాగర్ నియోజకవర్గ యంగ్ డైనమిక్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ జన్మదిన సందర్భంగా నాగార్జునసాగర్ కమల నెహ్రూ ఆస్పత్రి యందు దివ్య స్టూడియో సురేష్ ఆధ్వర్యంలో కమల నెహ్రూ ఆసుపత్రి లో రక్తదానం శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. రక్తం ఇచ్చిన దాతలు : పాతనబోయిన సంతోష్, ఎర్రబోయిన సురేష్, సళ్ళ హనుమంతు రెడ్డి, శ్రీకాంత్ , రేపాకుల సాయి కుమార్, సంతోష్ రెడ్డి, కిషోర్ , వెంకీ, షేకీల్, మల్లారెడ్డి , ప్రిన్స్, పిసు ప్రసాద్, కారంపూడి శివ తదితరులు ఈ కార్యక్రమంలో బాలాజీ నాయక్, ఖాసీం, మద్దాల భాను, ముఖ్య అతిధులుగా కర్నాటి లింగారెడ్డి తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, గడ్డంపల్లి వినయ్ రెడ్డి, ఉంగరాల శ్రీను, పగడాల నాగరాజు, తిరుమలకొండ అన్నపూర్ణ, ఇర్ల రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# రేపు ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ

**హైదరాబాద్, అక్టోబర్ 8 (మనం న్యూస్):** హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై దాదాపు పదివేల మంది మహిళలతో ఈనెల 10 వతేదీన సద్దుల బతుకమ్మ ఉత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలియచేశారు. 10వ తేదీన నిర్వహించే సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్ల పై నేడు సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల కార్యదర్శులు, పోలీస్ అధికారులు హాజరైన ఈ సమావేశంలో సి.ఎస్. మాట్లాడుతూ, నేడు సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగాగల అమరవీరుల స్మారక కేంద్రం నుండి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా ట్యాంక్ బండ్ పైకి చేరుకుంటారని, వీరితోపాటు వందలాది మంది కళాకారులు తమ కళారూపాలతో ర్యాలీగా వస్తారని వివరించారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసే వేదిక వద్ద జరిగే ఈ బతుకమ్మ ఉత్సవాలకు ప్రజా ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. ఈ సందర్భంగా, బుద్ధ విగ్రహం, సంజీవయ్య పార్క్ లనుండి ప్రత్యేకంగా ఫైర్ వర్క్స్, లేజర్ షోల ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. ఈ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని పండగ శోభ వచ్చేలా నగరంలోని 150 ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఏర్పాటు చేయడమే కాకుండా పలు జంక్షన్ల కేంద్రాల వద్ద విధ్యుత్ దీపాలతో అలంకరించినట్టు తెలిపారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలను కూడా విద్యుత్ దీపాలతో అలంకరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ట్యాంక్‌బండ్‌పై బతుకమ్మ ఆడేందుకు సమీపంలోని వాడలు, కాలనీలు, బస్తీల నుండి పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశమున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా, ట్యాంక్ బండ్ చిల్డ్రన్స్ పార్క్ లోఉన్న బతుకమ్మ ఘాట్ తోపాటు నెలకెస్ రోడ్డులో బతుకమ్మ ల నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాటు చేయాలని హెచ్ఎండీఏ, జీహెచ్ ఎంసీ అధికారులను కోరారు. సాయంత్రం 5 .30 నుండి 7 .30 గంటల మధ్య ట్యాంకు బండ్ పై బతుకమ్మ ఉత్సవాలు జరుగుతున్నందున ట్రాఫిక్ డైవర్షన్, బారికేడింగ్, కనీస సౌకర్యాల ఏర్పాట్లను చేపట్టాలని తెలిపారు. అమరవీరుల స్మారక



కేంద్రం నుండి ట్యాంక్ బండ్ వరకు ప్రత్యేకంగా బారికేడింగ్, లైటింగ్ సౌకర్యాలను కల్పించాలని కోరారు. ప్రతీ శాఖ ఒక సీనియర్ అధికారిని ప్రత్యేకంగా నియమించి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సి.ఎస్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు వాణి ప్రసాద్, దాన కిషోర్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జోంగ్తు,హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సి.వీ ఆనంద్, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, జీహెచ్ఎంసీ కమీషనర్ ఆమ్రపాలి కాటా, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ హనుమంత రావు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సచివాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

- హాజరైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

**హైదరాబాద్, అక్టోబర్ 8 (మనం న్యూస్):** డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలకు మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉద్యోగ సంఘాల నాయకులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ వేడుకలలో సి.ఎస్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్ ఉద్యోగస్తులతో కలసి బతుకమ్మ ఆడారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను సచివాలయ ప్రాంగణంలో నిర్వహించడం పట్ల సి.ఎస్ ఆనందం వ్యక్త పరిచారు. ఈ బతుకమ్మ ఉత్సవాలలో సచివాలయంలోని ఉన్నతాధికారుల నుండి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యో



గులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులు అంతా ఒక చోట చేరి ఆటపాటలతో సంబరాలు చేశారు. దాండియా, బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ ఉత్సవాలలో సచివాలయ ఉన్నతాధికారులు, ఉద్యోగుల సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయవాడ హైవేపై రద్దీ తొలగిస్తాం

- పాత రహదారి పునరుద్ధరణకు కృషి
- బీజేపీ ఎంపి ఈటెల రాజేందర్ హామీ

**హైదరాబాద్, అక్టోబర్ 8 (మనం న్యూస్):** విజయవాడ జాతీయ రహదారిపైన ఉన్న ట్రాఫిక్‌ను అదిగమించేందుకు పోచంపల్లి మన్సూరాబాద్ వరకు ఉన్న పాత రోడ్డు తెరిపించే బాధ్యత నాదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆయన మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డితో కలిసి క్రీడా అధికారులు శ్రీ సాయినగర్‌కాలనీ వద్ద మూసివేసిన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గతంలో ఉన్న పాత రోడ్డు మ్యాపును ఈటలకు చూపించారు.రోడ్డును మూసి వేయడం వల్ల కలుగుతున్న ఇబ్బందులను, ట్రాఫిక్ సమస్యలను ఎంపీకి వివరించారు. దాదాపు వంద సంవత్సరాలుగా ఉన్న రోడ్డును కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ (క్రిడా) ఏర్పాటుతో అధికారులు రోడ్డుకు అడ్డంగా గోడను కట్టి మూసివేశారని తెలిపారు. ప్రజలకు కలుగుతున్న అసౌకర్యంపై దాదాపు 30 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామని నర్సింహారెడ్డి ఎంపీకి వివరించారు. అయినా అధికారులు స్పందించడం లేదని అన్నారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. నగరానికి దూరాన్ని తగ్గించేదిగా ఉన్న మన్సూరాబాద్ పోచంపల్లి రోడ్డును కేంద్ర ప్రభుత్వంతో చర్చించి తెరిపించడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని అన్నా రు. ఈ రోడ్డును తెరిపించడం వల్ల విజయవాడ జాతీయ రహదారిపైన ట్రాఫిక్ తగ్గుతుందన్నారు. ఫోన్‌లో ఫారెస్టు అధికారులతో మాట్లాడారు. పాత రోడ్డును వదిలి రోడ్డుకు ఇరువైపుల గోడ ఏర్పాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ రవీందర్‌రెడ్డితో పాటు పలువురు కాలనీ ప్రజలు పాల్గొన్నారు. కాలనీవాసులంతా ఐక్యమత్యంతో సమస్యలపై పోరాటం చేసినప్పుడే కాలనీలు త్వరగా అభివృద్ధి చెందుతాయని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని పీ అండ్ టీ కాలనీ కమ్యూనిటీహాల్‌లో ఆ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కాలనీ 50 ఏళ్ల గోడలెన్ జూబ్లీ ఉత్సవాల్లో ఎంపీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ చెరువు లోతట్టున ఉన్నటువంటి పీ అండ్ టీ కాలనీ తరచు ఇబ్బందులు పడుతున్న వరదనీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక చొరవచూపుతానని హామీనిచ్చారు. రాజ్యసభసభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ అన్ని ప్రాంతాల ప్రజలు, ఉద్యోగులు, వ్యాపారుల కలయికతో ఏర్పడిన పీ అండ్ టీ కాలనీ యాభై వసంతాల వేడుక జరుపుకోవడం అభినందనీయమని కొనియాడారు. కార్య క్రమంలో ఐఎఫ్ఎస్ అధికారి సుభద్రదేవి, గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ బండి నిర్మల, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మున్నంగి అశోక్ కుమార్, వేణుగోపాల్, మున్నాయాదవ్ పాల్గొన్నారు.

# కుటుంబ గౌరవానికి భంగం కలిగింది

- మంత్రి వ్యాఖ్యలతో అంతులేని మనోవేదన
- ఆమె క్షమాపణ కోరలేదు, వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకోలేదు
- సినీ పరిశ్రమను లక్ష్యంగా చేసుకున్నారు.. క్రిమినల్
- పరువు నష్టం కేసులో నాగార్జున, సుప్రియ వాంగ్మూలం
- అమల, నాగచైతన్యతో కలిసి నాంపల్లి కోర్టులో హాజరు
- తదుపరి విచారణ రేపటికి వాయిదా
- క్రిమినల్ పరువు నష్టం కేసులో నాగార్జున వాంగ్మూలం

**హైదరాబాద్, అక్టోబరు 8 (మనం న్యూస్):** రాష్ట్ర మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలతో తమ కుటుంబం తీవ్ర మనోవేదనకు లోనైందని హీరో నాగార్జున ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రిపై నాంపల్లిలోని ప్రత్యేక జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఎక్సైజ్ కోర్టులో దాఖలు చేసిన క్రిమినల్ పరువు నష్టం దావాకు సంబంధించి నాగార్జున, అతడి మేనకోడలు సుప్రియ మంగళవారం కోర్టులో వాంగ్మూలం ఇచ్చారు. మరో సాక్షి మెట్ల వెంకటేశ్వర్ వాంగ్మూలాన్ని గురువారం నమోదు చేయాలని నిర్ణయించారు. ముగ్గురి వాంగ్మూలాలను పరిశీలించాక మంత్రికి సమన్లు ఇచ్చే విషయమై న్యాయమూర్తి ఒక నిర్ణయం తీసుకుంటారు. మంగళవారం మధ్యాహ్నం నాగార్జునతో పాటు భార్య అమల, సోదరి నాగసుశీల, కొడుకు నాగచైతన్య, మేనకోడలు సుప్రియ కోర్టుకు వచ్చారు. అసలు పరువు నష్టం దావా ఎందుకు దాఖలు చేశారని న్యాయమూర్తి శ్రీదేవి ప్రశ్నించారు. నాగార్జున వాంగ్మూలమిస్తూ, ''దేశ వ్యాప్తంగా ఎందరో ప్రజల ఆదరాభిమానాలను పొందిన నాపై, నా కుటుంబంపై మంత్రి కొండా సురేఖ రాజకీయ దురుద్దేశంతో అమర్యాద పూర్వకంగా మాట్లాడారు. నా కొడుకు నాగ చైతన్య విడాకుల వ్యవహారం గురించి పూర్తి అవాస్తవమైన, అసత్యమైన వ్యాఖ్యలు చేశారు. ''ఎన్ కన్వెన్షన్'' కూల్చకుండా ఉండాలంటే మాజీ మంత్రి కేటీఆర్ దగ్గరకు వెళ్లాల్సిందిగా నేను సమంతను ఒత్తిడి చేసినట్టు ఎలాంటి ఆధారాలు లేకుండా మంత్రి అనుచిత వ్యాఖ్యలు చేశారు. సినీ రంగంలో, జాతీయ స్థాయిలో మా కుటుంబ సభ్యులు ఎన్నో ప్రతిష్ఠాత్మక పురస్కారాలు సాధించారు. సమాజం పట్ల బాధ్యతతో మా కుటుంబం చాలా ఏళ్లగా అనేక సేవా కార్యక్రమాలను కూడా చేస్తోంది. అలా దశాబ్దాలుగా తన కుటుంబం నిర్మించుకున్న గౌరవ మర్యాదలకు మంత్రి చేసిన వ్యాఖ్యలతో భంగం కలిగింది.

తీవ్ర మనోవేదనకు లోనయ్యాం. అవమానం ఎదుర్కొన్నాం. ఇప్పటి వరకు మంత్రి కనీసం మమ్మల్ని క్షమాపణలు కోరలేదు, ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోలేదు. బాధ్యతా యుతమైన మంత్రి పదవిలో ఉండి ఈ విధంగా మాట్లాడడం, సినీరంగంపై రాజకీయాలు చేయడం సబబు కాదు'' అన్నారు. నాగార్జున మేనకోడలు సుప్రియ ప్రథమ సాక్షిగా సురేఖ చేసిన వ్యాఖ్యలను న్యాయమూర్తికి చదివి వినిపించారు. ''మంత్రి సురేఖ వ్యాఖ్యలు షాక్కు గురి చేశాయి. ఆమె వ్యాఖ్యలతో మా కుటుంబానికి మనశ్శాంతి లేకుండా పోయింది. నాగ చైతన్య, సమంత విడాకులకు మాజీ మంత్రి కేటీఆరే కారణమని, ఎన్ కన్వెన్షన్ వ్యవహారం గురించి కేటీఆర్ దగ్గరకు సమంతను నాగార్జున వెళ్లమంటే ఆమె ఒప్పుకోలేదని, అందుకే విడాకులు తీసుకుందని సురేఖ చేసిన వ్యాఖ్యలను వార్త చానెళ్లు, పత్రికల్లో చూసి షాక్కు గురయ్యా. అసలు ఆమె మా కుటుంబం గురించి ఇలా ఎందుకు మాట్లాడారో అర్థం కావడం లేదు. సినీ పరిశ్రమను రాజకీయంగా లక్ష్యంగా చేసుకున్నట్లు కనిపిస్తోంది. అందుకే సురేఖ వ్యాఖ్యలను చిత్ర పరిశ్రమ మొత్తం ముక్తకంఠంతో ఖండించింది' అని సుప్రియ తన వాంగ్మూలంలో చెప్పింది.

### ఆధారాలు సమర్పించాం: అశోక్‌రెడ్డి

ఈ కేసుకు సంబంధించి నాగార్జున తరఫు న్యాయవాది అశోక్‌రెడ్డి మాట్లాడుతూ 'అక్కినేని నాగార్జున, ఆయన కుటుంబ సభ్యులపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల వీడియోలను, టీవీ చానెళ్లు, పత్రికలు, వివిధ వెబ్‌సైట్లలో వచ్చిన వార్తలను కోర్టుకు ప్రాథమిక సాక్ష్యాలుగా సమర్పించాం. తదుపరి విచారణను న్యాయమూర్తి గురువారానికి వాయిదా వేశారు. భారత న్యాయ సంహితలోని సెక్షన్ 356 ప్రకారం కేసు నమోదు చేయాలని పిటిషన్‌లో కోరాం' అని చెప్పారు.

### కేసు నిలబడదు: తిరుపతివర్మ

టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ తిరుపతి వర్మ మాట్లాడుతూ, ''నాగార్జున, సుప్రియ వాంగ్మూలాలు ఒకదానికొకటి పొంతన లేకుండా ఉన్నాయి. ఆ వాంగ్మూలాలను బట్టి చూస్తుంటే కేసు నిలబడదని అనిపిస్తోంది. మంత్రికి న్యాయస్థానం సమన్లు ఇస్తే న్యాయ పోరాటం చేస్తాం. ఎంతదూరమైన వెళ్తాం. సురేఖపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నాం'' అని తెలిపారు.

# కోల్‌కతా ఆర్‌జి కర్ ఆస్పత్రిలో అనూహ్య ఘటన

- ప్రభుత్వ తీరుకు వైద్యుల నిరస
- 50మంది వైద్యుల మూకుమ్మడి రాజీనామా

**కోల్‌కతా, అక్టోబర్ 8 (మనం న్యూస్):** కోల్‌కతా ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో వైద్య విద్యార్థిని హత్యాచారం ఘటనలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. పలువురు వైద్యులు అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జూనియర్ వైద్యులు చేపట్టిన నిరాహార దీక్షకు సీనియర్ వైద్యులు, ఫ్యాకల్టీ సభ్యులు మద్దతు ప్రకటించారు. ఇందులో భాగంగా ఆర్‌జీ కర్ ఆస్పత్రిలోని 50 మంది సీనియర్ వైద్యులు, బోధనా సిబ్బంది మూకుమ్మడిగా రాజీనామా చేశారు. కోల్‌కతాలోని ఆర్జీ కర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. బాధితురాలికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలు కొనసాగించారు. సీఎం మమతా బెనర్జీ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వంతో చర్చలు జరిపారు. తమ డిమాండ్లను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వడంతో.. 42 రోజుల పాటు కొనసాగిన నిరసనలు విరమించి గత నెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు. ఈ క్రమంలోనే తమ భద్రతకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సానుకూల చర్యలు లేవని పేర్కొంటూ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష మంగళవారానికి నాలుగో రోజుకు చేరుకుంది. ఆందోళనల్లో భాగంగా వారు ఈ సాయంత్రం ప్రదర్శన నిర్వహించనున్నారు.

## ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన నాయకులు కార్యకర్తలు

**తిరుమలగిరి, అక్టోబర్ 08 (మనం న్యూస్) :** మండలంలోని తొండ గ్రామంలో ఇంటిగ్రేడ్ స్కూలు తీసుకొచ్చిన సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకు మంగళవారం తెలంగాణ చౌరస్తాలో కాం గ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో తుంగతుర్తి నియో జకవర్గంలోని రెడ్డిగూడెం, మద్దిరాల నూతనకల్ తుంగతుర్తి మండలాల 30 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వై.నరేష్ పేరాల వీరేష్, సుంకరి జనార్ధన్, జుమ్మిలాల్, కందుకూరు లక్ష్మయ్య, ప్రియలతరాము గౌడ్, సుధాకర్, వంశీ, ప్రేమ్ చద్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందని జీతాలు

**హైదరాబాద్, అక్టోబర్ 8 (మనం న్యూస్):** ప్రభుత్వ, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్న కాంగ్రె స్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తా రు. ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న రే వంత్ సర్కార్‌కు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది కనిపించడం లే దా.. అని నిలదీశారు. ఈ మేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. దండగమారి పాలనలో పండుగ పూట కూడా పస్తులు ఉండా ల్సిన పరిస్థితి ఏర్పడిందని కేటీఆర్ పేర్కొన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సో ర్సింగ్ సిబ్బందికి ఐదారు నెలలుగా జీతాల్లేవ్ అని తెలిపారు. పంచా యతీ వర్కర్స్, మున్సిపాలిటీ కార్మికులు, ఆసుపత్రి సిబ్బంది, హాస్టల్ వర్కర్స్, గెస్ట్ లెక్చరర్స్.. ఇలా ప్రతీ శాఖలో వేతనాల్లేక చిరుద్యోగులు విలవిలలాడిపోతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. చిరు ద్యోగులు కుటుంబాలను నెట్టుకురావడానికి అప్పులు చేసి నానా తి ప్పలు పడుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఒకటో తారీఖునే జీతాలు ఇస్తామని పలికిన ప్రగల్భాలు ఎటుబాయె..? దసరా దగ్గరికి వచ్చిం ది..సరుకులు కొనడానికి చేతిలో నయాపైసా లేదు..! నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో డితే బతుకు బండి నడిచేదెట్లా..? 10 నెలల్లో తెచ్చిన రూ. 80 వేల కోట్లు అప్పులు ఎక్కడికి పోయినయ్..? చిరు ద్యోగులు.. చిన్నజీతాల కార్మికుల అవస్థలను పట్టించుకోండి.. వెం టనే వేతనాలు చెల్లించండి అని రేవంత్ సర్కార్‌ను కేటీఆర్ డిమాండ్ చేశారు.



# హర్యానాలో బీజేపీ



# జమ్మూకాశ్మీర్‌లో కాంగ్రెస్+

**చండీఘర్, అక్టోబర్ 8 (మనం న్యూస్):** హర్యానాలో ముచ్చటగా మూడోసారి బీజేపీ విజయం సాధించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ ఎవరు ఊహించని విధంగా కాషాయ పార్టీ హ్యాట్రిక్ కొట్టింది. హర్యానాలోని మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకుగానూ 48 సీట్ల విజయ ఢంకా మోగించి ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్ 46 సీట్ల మార్క్‌ను క్రాస్ చేసింది. తద్వారా మరోసారి హర్యానా గడ్డపై బీజేపీ జెండా రెపరెపలాడనుంది. కాగా, ఎన్నికల కౌంటింగ్ మొదట్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగా బీజేపీ వెనుకంజలో ఉండగా.. కాంగ్రెస్ భారీ అధిక్యం సాధించింది. దీంతో ఎగ్జిట్ పోల్స్ అంచనాల మేరకు కాంగ్రెస్ పార్టీ హర్యానాలో విజయం సాధించడం ఖాయమని అంతా ఫిక్స్ అయారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం వద్ద హస్తం పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చుతూ, సీట్లు పంపుకుంటూ ఏకంగా సంబురాలు చేసుకున్నారు. కానీ ఆ ఆనందం కాంగ్రెస్ కార్యకర్తలకు ఎంతో సేపు నిలువలేదు. మూడు, నాలుగు రౌండ్ల కౌంటింగ్ నుండి బీజేపీ తన సత్తా చాటింది. వరుస రౌండ్లలో అధిక్యం సాధిస్తూ జెడ్ దూసుకొచ్చింది. అప్పటి వరకు మొదటి స్థానంలో కొనసాగిన కాంగ్రెస్ బీజేపీ దెబ్బకు రెండో స్థానానికి పరిమితం అయ్యింది. అక్కడ నుండి ఇక కాంగ్రెస్ పార్టీ బీజేపీని బీట్ చేయలేక సెకండ్ ప్లేస్?లోనే నిలిచిపోయింది. 37 స్థానాలకే పరిమితమై మరోసారి అధికారానికి కాంగ్రెస్ దూరమైంది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్‌కు (46 స్థానాలు) 9 సీట్ల దూరంలో ఆగిపోయిన కాంగ్రెస్.. హర్యానాలో మరోసారి ప్రతిపక్షానికి పరిమితమైంది. ఇక, కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగా బరిలోకి దిగిన ఆప్ ఘోర పరాజయం పాలైంది. పోటీ చేసిన అన్ని స్థానాల్లో ఓటమి పాలై.. కనీసం ఖాతా కూడా తెరవలేదు. లోక్ సభ ఎన్నికల తర్వాత దేశంలో రెండు రాష్ట్రాల్లో జమ్మూ కాశ్మీర్, హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల్లో జరగగా.. హర్యానాలో అధికారం నిలబెట్టుకున్న బీజేపీ.. జమ్మూ కాశ్మీర్ లోనూ గతానికంటే మెరుగైన ఫలితాలు రాబట్టింది.

**శ్రీనగర్, అక్టోబర్ 8:** పదేండ్ల తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జమ్ము కశ్మీర్ ప్రజలు ఇండియా కూటమికి జై కొట్టారు. 90 స్థానాలకు గానూ 49 స్థానాలను గెలిపించి అధికారాన్ని కట్టబెట్టారు. మొదటిసారి ఒంటరిగా అధికారంలోకి రావాలని భావించిన బీజేపీ 29 సీట్లకు పరిమితమైంది. ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ సత్తా చాటింది. ఏకంగా 42 స్థానాలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. కాంగ్రెస్‌కు మాత్రం చేదు ఫలితాలే వచ్చాయి. నేషనల్ కాన్ఫరెన్స్‌తో పొత్తు ఉన్నప్పటికీ కేవలం ఆరు స్థానాలను మాత్రమే ఆ పార్టీ గెలుచుకుంది. 2014లో బీజేపీతో కలిసి అధికారాన్ని చేపట్టిన పీడీపీ ఈసారి దారుణ పరాభవాన్ని ఎదుర్కొన్నది. అప్పుడు 28 సీట్లు గెలిచిన ఆ పార్టీకి ఇప్పుడు కేవలం మూడు స్థానాలే దక్కాయి. ఇండియా కూటమి భాగస్వామిగా సీపీఎం ఒక స్థానాన్ని దక్కించుకుంది. స్వతంత్రులు, వేర్పాటువాద అనుకూల నాయకులు కూడా పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఒక స్థానాన్ని గెలుచుకొని ఖాతా తెరిచింది.

### జమ్ము ప్రాంతానికే బీజేపీ పరిమితం

జమ్ము కశ్మీర్లో అధికారంపై కన్నేసిన బీజేపీ ప్రతిపక్షానికే పరిమితమైంది. ఆ పార్టీ 62 స్థానాల్లో పోటీ చేసి 29 స్థానాల్లో మాత్రమే గెలిచింది. 2014లో 25 సీట్లు గెలిచిన ఆ పార్టీ ఇప్పుడు నాలుగు స్థానాలను పెంచుకుంది. అయితే, బీజేపీ కేవలం జమ్ము ప్రాంతానికే పరిమితమైంది. గెలిచిన 29 స్థానాలూ ఇక్కడివే. కశ్మీర్ లోయలో ఆ పార్టీ ఒక్క స్థానాన్ని సైతం గెలుచుకోలేకపోయింది. కశ్మీర్ ప్రాంతంలో 20 మందికి పైగా బీజేపీ అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతయ్యాయి. బీజేపీ జమ్ము కశ్మీర్ అధ్యక్షుడు రవీందర్ రైనాతో పాటు బీజేపీకి చెందిన ఇద్దరు మాజీ మంత్రులు ఓటమి చవిచూశారు.

### వేర్పాటువాదుల తిరస్కరణ

వేర్పాటువాదిగా ముద్రపడి లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన ఇంజినీర్ రషీద్ ప్రభావం ఈ ఎన్నికల్లో పెద్దగా కనిపించలేదు. ఆయన నేతృత్వంలోని అవామీ ఇత్తెహాద్ పార్టీతో పాటు వేర్పాటువాద అనుకూల జమాతే ఇస్లామీ ఈ ఎన్నికల్లో ఎదురుదెబ్బలు తిన్నాయి. అవామీ ఇత్తెహాద్ 44 స్థానాలకు పోటీ చేయగా, జమాతే ఇస్లామీ నాలుగు స్థానాల్లో పోటీ చేసి, మరో నాలుగు స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులకు మద్దతు తెలిపింది. అయితే. కుల్గాం నుంచి జమాతే ఇస్లామీ మద్దతు ఇచ్చిన సయర్ అహ్మద్ రెషీ, లంగేట్ నుంచి ఎంపీ ఇంజినీర్ రషీద్ సోదరుడు, అవామీ ఇత్తెహాద్ అభ్యర్థి కుర్షీద్ అహ్మద్ షేక్ మాత్రమే విజయం సాధించారు. ఉగ్రవాది అఫ్జల్ గురు సోదరుడు అజాజ్ అహ్మద్ గురుకు కేవలం 129 ఓట్లే వచ్చాయి. ఈ నేపథ్యంలో నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. తన కుమారుడు ఒమర్ అబ్దుల్లానే ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడుతారని తెలిపారు. పదేళ్ల తర్వాత ప్రజలు తమ తీర్పును తెలియజేశారు. ఆగస్టు 5 నాటి ఆర్టికల్ 370 రద్దు చేయడాన్ని ప్రస్తావిస్తూ నిర్ణయాన్ని తాము అంగీకరించడం లేదని స్పష్టంగా చెప్పారు. ఒమర్ అబ్దుల్లానే తదుపరి ముఖ్యమంత్రిగా ఉంటారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించేందుకు మా కూటమి నిరంతరం పోరాడుతుందని ఫరూక్ అబ్దుల్లా వెల్లడించారు.

## ఫలితాల ప్రకటనలో ఇసి తీరు అనుమానం

### విమర్శలు గుప్పించిన జైరామ్ రమేశ్



**న్యూఢిల్లీ :** హర్యానా అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ఓవైపు జరుగుతుండగా ట్రెండ్స్‌ను ఈసీఐ వెబ్‌సైట్ తప్పుదారి పట్టిస్తోందంటూ కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేష్ సంచలన ఆరోపణలు చేశారు. అప్‌డేటెట్ ట్రెండ్స్‌ను చాలా నెమ్మదిగా అప్‌లోడ్ చేస్తోందని విమర్శించారు. పాతబడిన, తప్పుదారి పట్టించే సమాచారాన్ని షేర్ చేయాలని అధికార యంత్రాంగంపై బీజేపీ ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నిస్తోందా? అని ప్రశ్నించారు. ఈసీకి మెమొరాండం సమర్పిస్తాం. ఫిర్యాదు చేస్తాం. మా ప్రశ్నలకు ఈసీ సమాధానం ఇస్తుందనే అనుకుంటున్నాం. 1011 రౌండ్ల ఫలితాలు ఇప్పటికే బయటకు వచ్చాయి. కానీ 45 రౌండ్లనే ఈసీ వెబ్‌సైట్ అప్‌లోడ్ చేసింది. ఇది అధికార యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చే ఎత్తుగడే అని జైరామ్ రమేష్ అన్నారు. అయితే అధైర్యపడాల్సిన పనిలేదని, ఆట పూర్తయినట్టు కాదని అన్నారు. ప్రజాతీర్పు కాంగ్రెస్‌కు అనుకూలంగానే వస్తుందని, ప్రభుత్వాన్ని తాము ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. కాగా, జైరామ్ రమేష్ చేసిన ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. మీ ఆరోపణలు పూర్తిగా ఊహాజనితమని, బాధ్యతారహితంగా ఉన్నాయని పేర్కొంది. నిరాధార ఆరోపణలతో తప్పుదారి పట్టించవద్దని సమాధానమిచ్చింది.

## అసెంబ్లీ ఫలితాల్లో ఆప్‌కు ఆశాభంగం

### రెండు రాష్ట్రాల్లోనూ భంగపాటు

**న్యూఢిల్లీ :** హరియాణా, జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠ భరితంగా కొనసాగుతున్నాయి. హరియాణాలో బీజేపీ దూసుకెళ్తుండగా.. జమ్మూ కశ్మీర్‌లో ఇండియా కూటమి హవా కొనసాగిస్తోంది. అయితే రెండు రాష్ట్రాల్లో ఒంటరిగా బరిలో దిగిన ఆమ్ ఆద్మీ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు షాక్ ఇచ్చాయి. ఇప్పటికే ఢిల్లీ, పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆప్ తమ పరిధిని విస్తరించుకోవాలని చూసిన ఆప్‌కు ఆశాభంగం తప్పలేదు. జమ్మూ, హరియాణా రెండు రాష్ట్రాల్లో ఒక్క స్థానంలోనూ ఆప్ ఖాతా తెరవకపోవడం గమనార్హం. ఇప్పటికే ఢిల్లీలో బీజేపీ నుంచి సవాల్ ఎదుర్కుంటున్న ఆమ్ ఆద్మీ పార్టీకి ఈ ఎన్నికల ఫలితాలు షాక్ ఇచ్చాయని అనుకోవచ్చు. మరికొద్ది రోజుల్లో మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలతో పాటు ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో హరియాణా, జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో ఎదురైన ఫలితాలు ఆప్‌నకు నిరాశ కలిగించడం సాధారణమేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. హరియాణాలో తొలుత కాంగ్రెస్‌తో పొత్తు ప్రయత్నాలు జరిగినా సీట్ల పంపకం తేడాతో కాంగ్రెస్‌తో ఆప్ విబేధించింది. రెండు రాష్ట్రాల్లో అన్ని స్థానాల్లో ఆప్ తమ అభ్యర్థులను బరిలోకి దించి ఆశించిన ఫలితాలు సాధించలేకపోయింది. తద్వారా ఓట్ల చీలికతో పరోక్షంగా ఎన్డీఏ కూటమికే ఆప్ పోటీ మేలు చేసిందన్న విమర్శలు ఎదుర్కుంటోంది.

## కాంగ్రెస్‌కు నో ఎంట్రీ బోర్డు!

### చాలా రాష్ట్రాలు ఆ పార్టీని కోరుకోవడంలేదు..

### కుల చిచ్చు ప్రయత్నాన్ని ప్రజలు తిప్పికొట్టారు

### కార్యకర్తల వల్లే హరియాణా గెలుపు : మోదీ



**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** దేశంలోని చాలా రాష్ట్రాల్లో ప్రజలు కాంగ్రెస్‌కు 'నో ఎంట్రీ' బోర్డు పెట్టారని ప్రధాని మోదీ అన్నారు. దశాబ్దాల తరబడి ఆ పార్టీకి అధికారం ఇవ్వకుండా దూరం పెడుతుండడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. మంగళవారం హరియాణా, జమ్ముకశ్మీర్ ఎన్నికల ఫలితాల అనంతరం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో మోదీ మాట్లాడారు. భారత ఆర్థిక వ్యవస్థను, ప్రజాస్వామ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా పలుచన చేసేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. చివరికి ఎన్నికల కమిషన్ వంటి సంస్థపై కూడా నిందలు వేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ నేత రాహుల్గాంధీ కులగణన పేరుతో ప్రజల మధ్య చీలిక తెచ్చేందుకు, ఎస్సీ, ఎస్టీలను, రైతులను, యువతను రెచ్చగొట్టేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. కానీ, హరియాణా ప్రజలు కాంగ్రెస్ దేశవ్యతిరేక చర్యలను తిప్పికొట్టేలా తీర్పునిచ్చారని పేర్కొన్నారు. బీజేపీ కార్యకర్తలు పూర్తి అంకితభావంతో ప్రజా సంక్షేమానికి పాటుపడుతూ, అభివృద్ధి అజెండాను ప్రజల వద్దకు తీసుకెళ్లటం వల్లే హరియాణాలో చరిత్రాత్మక విజయం దక్కిందన్నారు. ఇక జమ్ముకశ్మీర్ ఫలితం.. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం సాధించిన విజయమన్నారు. అక్కడ బీజేపీ అత్యధిక ఓట్లు సాధించిందని పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన ప్రతి రాష్ట్రంలోనూ సుదీర్ఘకాలం ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారని మోదీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ.. ఇతర పార్టీలపై ఆధారపడే పరాన్నజీవిగా మారిందని, చివరికి ఆ పార్టీలనే మింగేస్తుందని ధ్వజమెత్తారు. జమ్ముకశ్మీర్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న నేషనల్ కాన్ఫరెన్స్ కూడా.. హస్తం పార్టీ కారణంగా తమ అవకాశాలు ఎక్కడ దెబ్బతింటాయోనని భయపడిందన్నారు. కాగా, హరియాణాలో బీజేపీ గెలుపు కోసం అలుపెరగకుండా శ్రమించిన కార్యకర్తలందరికీ అభినందలు తెలియజేస్తున్నానని 'ఎక్స్'లో మోదీ పేర్కొన్నారు. జమ్ముకశ్మీర్లో అధికారం సాధించిన నేషనల్ కాన్ఫరెన్స్‌కు అభినందనలు తెలిపారు. అయితే, ఆ పార్టీ భాగస్వామ్యపక్షం కాంగ్రెస్‌ను మాత్రం తన ట్వీట్లో ప్రస్తావించకపోవటం గమనార్హం. జమ్మూకశ్మీర్లో బీజేపీ పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. హరియాణా ప్రజలు మోదీ నాయకత్వంలో అభివృద్ధి ఎజెండాను విశ్వసించి బీజేపీని గెలిపించారని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు.

## హరియాణా ఫలితాన్ని ఊహించలేదు : ఖర్గే



హరియాణాలో ఫలితం ఇలా వస్తుందని తాము ఊహించలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. అయితే ప్రజాతీర్పును శిరసావహిస్తామని, ఫలితాలపై విశ్లేషణ చేసుకుంటామని 'ఎక్స్'లో పేర్కొన్నారు. జమ్ము కశ్మీర్లో మాత్రం బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తీర్పునిచ్చారని అన్నారు. కాగా, ఈ ఓటమి తమకు గుణపాఠం నేర్పిందని ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ అన్నారు. ఎన్నికలను తేలిగ్గా తీసుకోవద్దని, ఎన్నికల సమయంలో అతివిశ్వాసం పనికిరాదని, ప్రతి ఎన్నికను, ప్రతి స్థానాన్ని ప్రతిష్ఠాత్మకంగానే భావించాలని ఆయన పార్టీ నేతలనుద్దేశించి వ్యాఖ్యానించారు.

## 'సత్యమే గెలిచింది'..

### ఎమ్మెల్యేగా వినేష్ ఫోగట్ గెలుపు

హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో జులనా అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి, ప్రముఖ రెజ్లర్ వినేష్ ఫోగట్ విజయం సాధించారు. వినేష్ ఫోగట్ తన సమీప ప్రత్యర్థిపై 6,015 ఓట్ల తేడాతో గెలుపొందారు. వినేశ్‌కు మొత్తం 65,080 ఓట్లు రాగా.. తన సమీప ప్రత్యర్థి యోగేశ్ కుమార్‌కు 59,065 ఓట్లు వచ్చాయి. గెలుపు అనంతరం తన విజయంపై వినేశ్ ఫోగట్ మొదటిసారి స్పందించారు. 'ఇది ఎల్లప్పుడూ దేశంలో పోరాట మార్గాన్ని ఎంచుకునే ప్రతి అమ్మాయి గెలుపు. మహిళల పోరాటం వృథా కాదు. సత్యమే గెలిచింది. ఈ దేశం నాకిచ్చిన ప్రేమను నేను ఎప్పటికీ నిలబెట్టుకుంటాను' అని అన్నారు. ఫలితాలపై ఇంకా క్లారిటీ రాలేదని, హర్యానాలో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు. వినేశ్ ఫోగట్ విజయంపై డబ్ల్యూఎఫ్ఐ మాజీ అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ కూడా మాట్లాడారు. 'ఆమె మన పేరును ఉపయోగించుకొని గెలిస్తే, దాని అర్థం మనం గొప్ప వ్యక్తులం. నా పేరుకు అంత శక్తి ఉంది. నా పేరుతో గెలవడం ద్వారా ఆమె పడవ దాటింది. కానీ కాంగ్రెస్ పార్టీ మునిగిపోయింది' అని వ్యాఖ్యానించారు. అంతకుముందు బజరంగ్ పునియా మాట్లాడుతూ.. భారతదేశ బిడ్డ వినేశ్ ఫోగట్‌కు అభినందనలు. ఈ పోరు కేవలం ఒక్క జులనా సీటు కోసమే కాదు.. పార్టీల మధ్య కాదు. ఈ పోరాటం దేశంలోని బలమైన అణచివేత శక్తులకు వ్యతిరేకంగా జరిగింది. ఇందులో వినేశ్ విజేతగా నిలిచింది' అన్నారు.

## కశ్మీర్ సీఎంగా ఒమర్ అబ్దుల్లా!

### నాడు లద్దాఖ్‌తో కూడిన రాష్ట్రానికి.. నేడు కశ్మీర్‌కు

### దాదాపు పదేళ్ల తర్వాత ముఖ్యమంత్రి పీఠంపైకి..!

### లోక్‌సభ ఎన్నికల్లో ఓడినా అసెంబ్లీలో విజయం

**శ్రీనగర్ :** సరిగ్గా ఆరు నెలల కిందట జరిగిన లోక్సభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి చేతిలో పరాజయం పాలైన ఆయన.. ఆ దెబ్బ నుంచి కోలుకుని అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటారు. పోటీ చేసిన రెండుచోట్లా గెలిచి.. పదేళ్ల విరామం తర్వాత సీఎం పదవిని చేపట్టనున్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జరిగిన జమ్ము కశ్మీర్ అసెంబ్లీ తొలి ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ)-కాంగ్రెస్ కూటమిని విజయపథంలో నడిపించిన ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రి కానున్నారు. ఒమర్ 2009-15 మధ్యన ఉమ్మడి జమ్మూకశ్మీర్కు సీఎంగా వ్యవహరించారు. ఈయన తాత షేక్ అబ్దుల్లా, తండ్రి ఫరూక్ అబ్దుల్లాలు చెరో మూడుసార్లు ముఖ్యమంత్రులుగా పనిచేయడం గమనార్హం.

### 28 ఏళ్లకు ఎంపీ.. 39వ ఏట సీఎం

ఒమర్ 1970 మార్చి 10న బ్రిటన్లో జన్మించారు. ఇంగ్లిష్ మహిళ మొలీని వివాహం చేసుకున్న ఫరూఖ్ ఇంగ్లండ్లోనే ఉండేవారు. తండ్రి షేక్ అబ్దుల్లా మరణం అనంతరం ఆయన భారత్కు తిరిగొచ్చారు. కాగా, ఒమర్.. శ్రీనగర్, ముంబైలలో చదివారు. స్కాంట్లాడ్‌లో డిగ్రీ చేశారు. 1998లో 28 ఏళ్ల వయసులో శ్రీనగర్ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. 39వ ఏట.. 2009 ఎన్నికల్లో విజయంతో సీఎం అయ్యారు. 1994లో పాయల్ నాథ్ను వివాహమాడిన ఒమర్ 2011లో విడిపోయారు. ఇక 2009లోనూ కాంగ్రెస్తో కూడిన ఎన్సీ ప్రభుత్వానికి సారథ్యం వహించిన ఒమర్ ఇప్పుడు కాంగ్రెస్తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నారు. వాజ్పేయీ ప్రభుత్వంలో ఒమర్ 2001 నుంచి ఏడాదిన్నర పాటు విదేశాంగ శాఖ సహాయ మంత్రిగా వ్యవహరించారు. కుమారుడు ఒమర్ అబ్దుల్లానే కశ్మీర్ కాబోయే సీఎం అని ఫరూఖ్ అబ్దుల్లా మీడియాతో వ్యాఖ్యానించారు.

ఒమర్.. బుద్గాంలో పీడీపీ అభ్యర్థి సయ్యద్ ముంతజీర్ మెహ్దీపై 18,485 ఓట్ల ఆధిక్యంతో, గందేర్బల్లో బషీర్ అహ్మద్ మిర్ 10,574 ఓట్ల తేడాతో విజయం సాధించారు.

## మెహబూబా ముఫ్తీ కూతురు ఓటమి

**శ్రీనగర్:** గుఫ్వారా బిజ్‌బెహరా నియోజకవర్గం నుంచి పోటీ చేసిన పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి, జమ్మూ కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ కుమార్తె ఇల్తిజా ముఫ్తీ ఓటమి పాలయ్యారు. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అభ్యర్థి బషీర్ అహ్మద్ చేతిలో ఓడిపోయారు. ఓటమిని ఆమె అంగీకరించారు. ప్రజా తీర్పును గౌరవిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. తన గెలుపు కోసం కష్టపడిన పీడీపీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రెండింగ్‌లో జిలేబీ



**చండీగఢ్, అక్టోబర్ 8 :** హర్యానా ఎన్నికల్లో ప్రజలను ఆకర్షించేందుకు 'జిలేబీ'తో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. తియ్యటి జిలేబీని ఎన్నికల ప్రచారాస్త్రంగా ఆయన మార్చుకున్నప్పటీ చేదు ఫలితాలే వచ్చాయి. హర్యానాలో ఎన్నికల ప్రచారం చేస్తున్నప్పుడు కాంగ్రెస్ నేతలు గొహానాలో బాగా ఫేమస్ అయిన లాలా మథురామ్ హల్వాయి అనే మిఠాయి దుకాణం నుంచి జిలేబీని తెచ్చి రాహుల్ గాంధీకి ఇచ్చారు. దీనిని రుచి చూసిన రాహుల్.. తన జీవితంలో ఇంత అద్భుతమైన జిలేబీని తినడం మొదటిసారి అని కితాబిచ్చారు. హర్యానా జిలేబీ ప్రపంచవ్యాప్తం కావాలని, జిలేబీ తయారీ పరిశ్రమలు నెలకొల్పాలని సైతం ఆయన పేర్కొన్నారు. హర్యానా ప్రజల ఇష్టమైన వంటకాన్ని ప్రశంసించడం ద్వారా వారి ఆకట్టుకునేందుకు ఆయన ప్రయత్నించినప్పటికీ ఓట్లు కురిపించలేదు. ఇక ఈ రోజు కౌంటింగ్ ప్రారంభంలో కాంగ్రెస్ ఆధిక్యంలో కనిపించింది. దీంతో ఆ పార్టీ నేతలు జిలేబీ పంచుకున్నారు. కానీ ఆ తర్వాత బీజేపీ పుంజుకుంది. దీంతో కమలం నేతలు కూడా కాంగ్రెస్‌కు కౌంటర్గా జిలేబీ ఆర్డర్ చేసి హస్తం పార్టీకి చురకలంటించారు. దీంతో ప్రస్తుతం 'జిలేబీ' ఎక్స్‌లో ట్రెండింగ్‌గా మారింది.

## భారీ తేడాతో గెలిస్తేనే..

- శ్రీలంకతో భారత్ నేడు కీలక పోరు
- సెమీస్ చేరాలంటే నెట్ రన్రేట్ కీలకం
- మ్యాచ్‌కు హర్మన్‌ప్రీత్ అనుమానమే!



దుబాయ్: ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్‌లో బుధవారం మరో కీలక పోరుకు తెరలేవనుంది. సంక్లిష్టంగా ఉన్న సెమీస్ అవకా శాలను దాటుకుని రేసులో నిలవాలంటే భారీ తేడాతో గెలవాల్సిన మ్యాచ్‌కు భారత మహిళల క్రికెట్ జట్టు సిద్ధమైంది. గ్రూప్-ఏలో భాగంగా దుబాయ్ వేదికగా బుధవారం రాత్రి టీమ్‌ఇండియా.. శ్రీలంకతో తలపడనుంది. నెట్ రన్‌రేట్ అత్యంత కీలకమైన భారత్‌కు ఈ మ్యాచ్‌లో అసాధారణ ఆటతీరుతో ప్రత్యర్థిని ఓడిస్తేనే సెమీస్ అవకాశాలు మెరుగవుతాయి. గ్రూప్-ఏలో పాకిస్థాన్‌తో పాటు రెండేసి మ్యాచ్‌లు ఆడినా భారత్ నెట్ రన్రేట్ -1.127తో నాలుగో స్థానంలో ఉండగా పాక్‌కు +0.055తో మూడో స్థానాన ఉంది. ఈ నేపథ్యంలో లంకతో మ్యాచ్‌లో భారీ తేడాతో గెలిస్తేనే భారత్ సెమీస్ రేసులో నిలుస్తుంది.

### బ్యాటర్లు జూలు విదిల్చాల్సిందే..

ఈ టోర్నీలో ఆడిన గత రెండు మ్యాచ్‌లలో భారత్ బ్యాటింగ్ విభాగం విఫలమైంది. ధనాధన్ ఆటతో ఆది నుంచే ప్రత్యర్థులపై విరుచుకుపడే షఫాలీ వర్మ, స్మృతి మంధాన క్రీజులో నిలబడలేకపోతున్నారు. న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో షఫాలీ 2 పరుగులే చేయగా మంధాన 12 రన్స్ చేసింది. పాక్‌తో షఫాలీ 32 పరుగులతో రాణించినా ఆమె సహజశైలికి భిన్నంగా నిదానంగా ఆడింది. మంధాన 7 పరుగులే చేసి నిష్క్రమించింది. జెమీమా, రిచా వంటి హిట్టర్లు భారీ షాట్లు ఆడాల్సి ఉంది. పాక్‌తో మ్యాచ్లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు గాయం కాగా లంకతో ఆమె ఆడేది అనుమానంగానే ఉంది. దీంతో మిడిలార్డర్లో జెమీమా, రిచాపై అదనపు భారం పడనుంది.

### బోణీ కోసం లంక ఆరాటం..

ఈ టోర్నీలో ఆడిన రెండు మ్యాచ్లోనూ ఓడిన లంకకూ ఈ మ్యాచ్ కీలకమే. నేటి పోరులో ఓడితే ఆ జట్టు ప్రపంచకప్ నుంచి అధికారికంగా నిష్క్రమించినట్టే అవుతుంది. సారథి చమరీ ఆటపట్టు మంచి ఫామ్‌లో ఉండటం ఆ జట్టుకు కలిసొచ్చేదే. గత రెండు మ్యాచ్‌లలో ఓడినా లంకను తేలికగా తీసుకుంటే తప్పులో కాలేసినట్టే అన్న విషయం భారత్‌కు బాగా గుర్తే. ఈ ఏడాది ముగిసిన ఆసియా కప్‌లో ఆ జట్టు భారత్‌కు షాకిచ్చిన విషయాన్ని మన అమ్మాయిలు మరువరాదు.

# ఢిల్లీలోనే పట్టేయాలని..



స్వదేశంలో బంగ్లాదేశ్‌పై మూడు మ్యాచ్ల టీ20 సిరీస్ ఆడుతున్న భారత క్రికెట్ జట్టు.. బుధవారం ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా జరుగబోయే రెండో మ్యాచ్‌కు సిద్ధమైంది. గ్వాలియర్లో తొలి టీ20 నెగ్గిన ఊపులో ఉన్న సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని యువ భారత్.. ఢిల్లీలోనూ గెలిచి మరో మ్యాచ్ మిగిలుండగానే సిరీస్‌ను ఒడిసిపట్టుకోవాలని భావిస్తోంది. రిషభ్, అక్షర్, బుమ్రా, గిల్, జైస్వాల్ వంటి స్టార్ ఆటగాళ్లు అందుబాటులో లేకున్నా అభిషేక్, మయాంక్, నితీశ్ లాంటి యువ క్రికెటర్లతోనే సత్తా చాటింది. మరోవైపు తమకంటే తక్కువ అనుభవం ఉన్న జట్టుతో ఆడి తొలి టీ20లో దారుణ పరాభవాన్ని మూటగట్టుకున్న బంగ్లాదేశ్.. ఢిల్లీలో అయినా గెలిచి సిరీస్ ఆశలు నిలుపుకోవాలని చూస్తోంది. ఈ నేపథ్యంలో బుధవారం నాటి మ్యాచ్ రసవత్తరంగా సాగనుంది. ఢిల్లీ పిచ్ బ్యాటర్లకు అనుకూలించే అవకాశాలు మెండుగా ఉండటంతో భారీ స్కోర్లు నమోదయ్యే చాన్స్ ఉంది.

### సంజూ, అభిషేక్ ఏం చేసేనో?

రెగ్యులర్ ఓపెనర్లు గిల్, జైస్వాల్‌కు విరామంతో గ్వాలియర్లో ఓపెనర్లుగా వచ్చిన వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్, యువ సంచలనం అభిషేక్ శర్మ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. ఈ ఇద్దరూ ఇన్నింగ్స్‌ను ధాటిగానే మొదలుపెట్టినా వాటిని భారీ స్కోర్లుగా మలచడంలో విఫలమయ్యారు. ముఖ్యంగా శాంసన్‌కు వరుసగా అవకాశాలిస్తున్నా విఫలమవుతుండటం ఆందోళన కలిగించేదే. ఈ నేపథ్యంలో అతడికి నేటి మ్యాచ్ కీలకం కానుంది. అభిషేక్ భారీ ఇన్నింగ్స్ బాకీ ఉన్నాడు. తొలి మ్యాచ్‌లో కెప్టెన్ సూర్య, ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యా దూకుడుగా ఆడగా ఢిల్లీలోనే అదే ప్రదర్శనను పునరావృతం చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. వీళ్ల దూకుడుతో టార్గెట్‌ను భారత్ 12 ఓవర్లలోనే ఊదేసింది. యువ ఆల్రౌండర్ నితీశ్ రెడ్డి ఫర్వాలేదనిపించినా జట్టులో స్థానాన్ని కాపాడుకోవాలంటే ఇంకా మెరుగ్గా రాణించాల్సి ఉంది. గత మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్లోకి అరంగేట్రం చేసిన మయాంక్ యాదవ్ తన పేస్ పదును చూపిస్తే బంగ్లా బ్యాటర్లకు తిప్పలు తప్పవు. ఈ మ్యాచ్లో భారత్ తుది జట్టులో మార్పులేమీ చేయకపోవచ్చు.

### సిరీస్ కాపాడుకునేందుకు..

తొలి టీ20లో బ్యాటింగ్ వైఫల్యంతో దారుణంగా ఓడిన బంగ్లాదేశ్.. ఢిల్లీలో మాత్రం పుంజుకోవాలని చూస్తోంది. లిటన్ దాస్, నజ్ముల్ హోసేన్ శాంతో, మహ్మదుల్లా, తౌవిద్ వంటి హిట్టర్లు ఉన్నా వాళ్లంతా నామమాత్రపు స్కోర్లకే పరిమితమయ్యారు. మిరాజ్ ఒక్కడే ఉన్నంతలో ఫర్వాలేదనిపించాడు. కానీ ఢిల్లీలో మాత్రం ఆ తప్పులను మళ్లీ చేయకుండా పక్కా ప్రణాళికతో భారత్‌కు షాకిచ్చి సిరీస్‌పై ఆశలు కాపాడుకోవాలని పర్యాటక జట్టు భావిస్తోంది. తొలి మ్యాచ్‌లో బంగ్లా బౌలింగ్ కూడా నాసిరకంగా ఉండటం ఆ జట్టుకు ఆందోళన కలిగించేదే.

### మహ్మదుల్లా రిటైర్మెంట్

బంగ్లాదేశ్ వెటరన్ బ్యాటర్ మహ్మదుల్లా టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. భారత్‌తో హైదరాబాద్ వేదికగా జరిగే మూడో మ్యాచ్ ఈ ఫార్మాట్లో తన ఆఖరి మ్యాచ్ అని తెలిపాడు. వన్డే ఫార్మాట్‌పై దృష్టి సారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు మహ్మదుల్లా వెల్లడించాడు. 2021లోనే టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన అతడు.. వన్డేలలో మాత్రం కొనసాగనున్నాడు.

### తుది జట్లు (అంచనా)

భారత్: అభిషేక్‌శర్మ, సంజూ శాంసన్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), నితీశ్‌రెడ్డి, హార్దిక్ పాండ్యా, రియాన్ పరాగ్, రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, మయాంక్

బంగ్లాదేశ్: పర్వేజ్ హోసేన్/తాంజిద్, లిటన్ దాస్, శాంతో (కెప్టెన్), తౌహిద్ హృదయ్, మహ్మదుల్లా, జాకీర్ అలీ, మెహిది హసన్ మిరాజ్, రిషద్ హోసేన్, టస్కిన్ అహ్మద్, షోరిఫుల్ ఇస్లాం, ముస్తాఫిజుర్

## వినేష్ ఫోగట్ విజయం!



భారత స్టార్ రెజ్లర్ వినేష్ ఫోగట్ హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు. జులానా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన వినేష్ ఫోగట్.. బీజేపీ అభ్యర్థి యోగేశ్ కుమార్‌పై గెలుపొందారు. యోగేశ్ కుమార్ రెండో స్థానంలో నిలవగా..ఇండియన్ నేషనల్ లోక్ దళ్ అభ్యర్థి సురేందర్ లాథర్ మూడో స్థానంలో నిలిచారు. పారిస్ ఒలింపిక్స్ 2024లో 100 గ్రాముల అధిక బరువుతో అనర్హత వేటుకు గురైన వినేష్ ఫోగట్.. కెరీర్‌కు వీడ్కోలు పలికి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఒలింపిక్స్‌లో మహిళల రెజ్లింగ్ 48 కేజీల ఫ్రీస్టైల్ విభాగంలో పోటీ పడిన వినేష్ ఫోగట్ అసాధారణ ప్రదర్శనతో ఫైనల్ చేరి రజతం ఖాయం చేసుకుంది. కానీ తుది పోరుకు ముందు ఆమె నిర్ణీత బరువు కంటే 100 గ్రాములు ఎక్కువగా ఉండటంతో టోర్నీ నిబంధనల ప్రకారం డిస్‌క్వాలిఫై చేశారు. దాంతో ఆమెకు ఎలాంటి పతకం రాకుండా పోయింది. ఫైనల్ చేరిన తనకు కనీసం రజత పతకమైనా ఇవ్వాలని చేసిన న్యాయపోరాటం ఫలించలేదు. దాంతో ఒలింపిక్ మెడల్ సాధించాలనే ఆమె కల నెరవేరలేదు. ఒలింపిక్స్ ముగిసిన వెంటనే కాంగ్రెస్ పార్టీలో చేరిన వినేష్ ఫోగట్.. ప్రస్తుతం ఎమ్మెల్యేగా గెలుపొందారు. అయితే గతేడాదిగా రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) మాజీ ప్రెసిడెంట్ బ్రిజ్‌భూషణ్ చరణ్ సింగ్‌ఉకు వ్యతిరేకంగా భారత మహిళా రెజ్లర్లు ఢిల్లీ నడి వీధుల్లో చేపట్టిన ఆందోళనల్లో వినేష్ ఫోగట్ చురుగ్గా పాల్గొన్నారు. కొత్త పార్లమెంట్ భవనాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీసుల చేతుల దెబ్బలు తిన్నారు. చివరకు తాము సాధించిన పతకాలను గంగలో వేసేందుకు కూడా సిద్ధమయ్యారు. మహిళల రెజ్లర్ల నిరసనకు తలొగ్గిన ప్రభుత్వం బ్రిజ్‌భూషణ్ చరణ్ సింగ్‌ను డబ్ల్యూఎఫ్ఐ ప్రెసిడెంట్ పదవి నుంచి తొలగించింది. కానీ అతని సన్నిహితుడే మళ్లీ రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడయ్యాడు. కాంగ్రెస్ కుట్రలో భాగంగానే వినేష్ ఫోగట్ ఆందోళన చేపట్టిందని బీజేపీ ఆరోపించినా.. ఆమె విజయాన్ని అడ్డుకోలేకపోయాయి.

# మల్లన్న సన్నిధిలో..




'ఓదెల రైల్వేస్టేషన్' చిత్రానికి సీక్వెల్‌గా రూపొందుతోన్న చిత్రం 'ఓదెల 2'. తమన్నా ప్రధాన పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి అశోక్తేజ దర్శకుడు. డి.మధు నిర్మాత. దర్శకుడు సంపత్నంది పర్యవేక్షణలో రూపొందుతోన్న ఈ చిత్రంలో తమన్నా శివశక్తి నాగసాధు పాత్రలో నటిస్తున్నది. ప్రస్తుతం ఈ సినిమా చివరి షెడ్యూల్ జరుగుతున్నది. కాశీలో మొదలైన ఈ షెడ్యూల్ ప్రస్తుతం ఓదెల మల్లన్న క్షేత్రంలో పూర్తి కానుంది. ఓదెల గ్రామంలోని అందమైన ప్రదేశాల్లో కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. తమన్నా, మురళీశర్మ, హెబ్బా పటేల్, యువ.. ఇతర నటీనటులు ఈ షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఇదో ఉద్వేగపూరితమైన యాక్షన్ ఎంటైర్టైనర్ అని, ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని ఇవ్వనున్నదని మేకర్స్ చెబుతున్నారు. వశిష్ట ఎన్ సింహా, నాగమహేశ్, వంశీ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సౌందర్‌రాజన్.ఎస్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, నిర్మాణం: మధు క్రియేషన్స్, సంపత్నంది టీమ్ వర్క్స్.

# సంయుక్త ప్రయోగం

భీమ్లానాయక్, బింబిసార వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైంది మలయాళీ సుందరి సంయుక్త మీనన్. ప్రస్తుతం ఈ భామ తెలుగులో వరుస సినిమాలతో బిజీగా ఉంది. తాజా సమాచారం ప్రకారం సంయుక్త మీనన్ ప్రయోగాత్మక కథాంశంతో రూపొందించనున్న లేడీ ఓరియెంటెడ్ సినిమా చేయబోతున్నట్లు తెలిపింది. యోగేష్ దర్శకుడిగా పరిచయమయ్యే ఈ చిత్రాన్ని రాజేష్ దండా నిర్మించనున్నారని సమాచారం. కథలోని కొత్తదనం నచ్చడంతో సంయుక్త మీనన్ ఈ సినిమాకు వెంటనే ఓకే చెప్పిందని, భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారని తెలిసింది. త్వరలో ఈ చిత్రం సెట్స్‌మీదకు వెళ్లనుందని చెబుతున్నారు. ప్రస్తుతం ఈ భామ తెలుగులో రెండు చిత్రాల్లో నటిస్తున్నది.



## ఇద్దరికీ సరిపోయే కథ కావాలి



అలియాభట్, వేదాంగ్ రైనా ప్రధాన పాత్రల్లో నటించిన 'జిగ్రా' చిత్రం ఈ నెల 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. వాసన్ బాల దర్శకత్వం వహించారు. మంగళవారం ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్, రానా, సమంత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలియాభట్ మాట్లాడుతూ ఆర్ఆర్ఆర్' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులతో అనుబంధం ఏర్పడింది. సమంతకు, నాకు సరిపోయే మంచి కథను త్రివిక్రమ్ తయారుచేస్తే బాగుంటుందనిపిస్తుంది. యాక్షన్, డ్రామా, ఎమోషన్.. ఇలా అన్ని అంశాల కలబోతగా 'జిగ్రా' సినిమా ఆకట్టుకుంటుంది' అని చెప్పింది. తనకు ఇష్టమైన కథానాయికలు అలియా, సమంతా ఇద్దరిని ఒకే వేదికమీద చూడటం ఆనందంగా ఉందని, 'జిగ్రా' ట్రైలర్ చూస్తే అలియా ఎంతగా కష్టపడిందో అర్థమవుతున్నదని, సినిమా సూపర్‌హిట్ ఖాయమని త్రివిక్రమ్ పేర్కొన్నారు. సమంత మాట్లాడుతూ 'అమ్మాయిలు వారి జీవితాలకు వారే హీరోలని చెప్పేందుకు అప్పుడప్పుడు ఇలాంటి సినిమాలు రావాలి. అలియా నటన అంటే నాకు చాలా ఇష్టం. తను ఓ వైపు నటిస్తూనే, సినిమాలు కూడా నిర్మిస్తున్నది. వాసన్ బాల ఈ చిత్రాన్ని అద్భుతంగా తీశాడు. తెలుగు ప్రేక్షకుల ప్రేమవల్లే నేను ఈ స్థాయిలో ఉన్నా' అని తెలిపింది.

## జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానం



70వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో ఉత్తమ ప్రాంతీయ చిత్రం తెలుగు విభాగంలో కార్తికేయ 2 ఎంపికైన విషయం తెలిసిందే. నేడు ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. కార్తికేయ 2 డైరెక్టర్ చందూ మొండేటి, నిర్మాత అభిషేక్ అగర్వాల్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు. మరోవైపు తిరు సినిమాకు గాను నిత్యమీనన్ ఉత్తమ నటిగా అవార్డు అందుకుంది. నేషనల్ అవార్డు అందుకోవడం అద్భుతమైన అనుభూతి అందిస్తుందని.. కళాకారులుగా మన జీవితంలో ఇది చాలా ముఖ్యమైన క్షణం.. అని చెప్పింది నిత్యమీనన్. మరోవైపు కాంతార సినిమాకు గాను ఉత్తమ నటుడిగా యాక్టర్ కమ్ డైరెక్టర్ రిషబ్ శెట్టి పురస్కారాన్ని అందుకున్నాడు. పొన్నియన్ సెల్వన్ పార్టు 1కు ఉత్తమ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ విభాగంలో ఏఆర్ రెహమాన్, డైరెక్టర్ మణిరత్నం (ఉత్తమ తమిళ చిత్రం) అవార్డును అందుకున్నారు.



Printed and Published by **VUPPARI RAMESH KUMAR** on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidu pet, Guntur (District), AP-522002. **EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.**